ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74803
Office — 72344

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 27-00	28-00	86-00
అర్ధ సంవత్సరానికి	రు. 14-00	15-00	19-00
మూడు నెలలకు	రు. 7-00	8-00	10-00

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంగు. వరకు కాలం అంగు. 1కి	4-00
కంట్రాక్టు 100 అంగు. 12 నెలలకు	„ 8-00
కంపెనీ, టెండరు, కోర్టువాటీసులు	„ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„ 4-00

సంపుటి 4 : సంచిక 231 * సికింద్రాబాద్ 25-5-1964 సోమవారం * 4 పేజీలు : 7 నయా పైసలు

ప్లానింగ్, భారీ పరిశ్రమలు ముఖ్యమంత్రి పరం

డాక్టర్ చెన్నారెడ్డికి ఆర్థిక మంత్రి పదవి

సాంస్కృతిక వ్యవహారాలకు ప్రత్యేకంగా శాఖ ఏర్పాటు

శ్రీమతి సదాలక్ష్మి ఆధ్వర్యం నుండి దేవాదాయ ధర్మాదాయ శాఖ తొలగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 24

సంప్రదింపులకై తన మంత్రివర్గ సహచరులకు అవసరమైనప్పుడల్లా అందుబాటులో ఉండటానికి వివిధ శాఖలమధ్య సంపూర్ణ సమన్వయ సాధనకు వీలుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఇంతవరకు తాము నిర్వహిస్తూ ఉన్న ఆర్థిక సహకార, సమాచార పౌరసంబంధాల శాఖలను ఇతర మంత్రులకుఅప్పగించారు.

పత్రికా విలేకరులతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి కొత్తమంత్రిగా శ్రీ తోట రామస్వామి నియామకంవల్ల లభించిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రిత్వ శాఖలలో కొన్నిమార్పులు చేసినట్టు వెల్లడించారు. ఈ మార్పుల ప్రకారం ముఖ్యమంత్రి సాధారణ పరిపాలన, శాంతిభద్రతలే కాక కొత్తగా [illegible] పరిశ్రమల శాఖలను స్వీకరించారు.

ప్లానింగుశాఖ రోటిన్ పనులతో తమ కాలాన్ని అట్టే తీసుకోదనీ, పైగా భవిష్యత్ ప్రణాళికలు, పంచవర్ష ప్రణాళిక పథకాలను రూపొందించడానికి తమకువీలుకల్పిస్తుందనిఅన్నారుఇక భారీ పరిశ్రమలశాఖ తమ అధీనంలో ఉంటే కేంద్రంతోతాము సంప్రదింపులు ఆరుపుతూఉండి రాష్ట్రంలో పరిశ్రమలసత్వరాభివృద్ధికృషి చేయడానికి వీలవుతుందన్నారు.

ప్రస్తుతం అస్వస్థులుగాఉన్న శ్రీ పి. వి. జి. రాజుగారి విద్యా శాఖను కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డి తాత్కాలికంగా తమ అధీనంలో నే ఉంచుకొన్నారు.

ఇతర మార్పులలో ముఖ్యమైనది డాక్టర్ చెన్నారెడ్డికి ఆర్థిక మంత్రిత్వ శాఖను అప్పగించడం అయితే వాణిజ్య పన్నులను మాత్రం దీనినుండి మినహాయించారు, మధ్య తరహాలఘుపరిశ్రమలను కూడా శ్రీ చెన్నారెడ్డికి అప్పగించారు.

వాణిజ్యపన్నుల వ్యవహారాలు రెవెన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డికి బదిలీచేశారు.

పరిశ్రమలశాఖను కోల్పోయిన డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్యకు పంచాయతీరాజ్ శాఖను అప్పగించారు. దీనిలో పంచాయతీరాజ్ సంస్థలు, గ్రామ పంచాయతీలు, ఆర్థికగణాంక శాఖ కూడా ఉంటాయి వసతికంట్రోలు, చిన్న మొత్తాల పొదుపు వ్యవహారాలను కూడా ఆయన అధీనంలోనే ఉంచారు.

హరిజన మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి నుండి దేవాదాయ, ధర్మాదాయశాఖను తొలగించారు, ఇప్పుడామె సాంఘిక సంక్షేమశాఖను చేపడతారు.

కొత్త మంత్రిత్వశాఖ

"సాంస్కృతిక వ్యవహారాల శాఖ" అనే పేరిట ఒక కొత్తమంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. ఈ కొత్తశాఖను శ్రీ ఎం.ఆర్. అప్పారావు నిర్వహిస్తారు ఆయన ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆర్థికశాఖకాక ఇది అదనపు బాధ్యత. ఈశాఖ రాష్ట్రంలో మూడు అకాడెమీల వ్యవహారాలు. క్రీడావ్యవహారాలు, ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, ఇతర సాంస్కృతిక వ్యవహారాలనుచూస్తూ ఉంటుంది.

సాంస్కృతిక వ్యవహారాలకు మొట్టమొదటిసారిగా ఒక ప్రత్యేక మంత్రిని నియమించారంటే సాంస్కృతికాభ్యున్నతిపట్ల ఆయనకు విశేషాసక్తి ఉన్నదని స్పష్టమవుతుంది.

దేవాదాయ ధర్మాదాయ శాఖలను మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు ఇచ్చారు.

రవాణా కార్మిక శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి సమాచార, పౌర సంబంధాలు, టూరిజం శాఖలను అప్పగించారు.

ఒక ప్రశ్న

కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి హరిజనమంత్రి దేవాదాయ శాఖను నిర్వహించరాదన్న ఉద్యమానికి శ్రీమతిసదాలక్ష్మివద్దనుండి తామా శాఖనుతొలగించడానికిసంబంధమేమీలేదని అన్నారు.సాంఘికసంక్షేమశాఖ ప్రధానంగా హరిజనుల వ్యవహారాలను చూస్తుందిగనుక ఆశాఖ కేపూర్తి కాలంని నియోగించవలసినదిగా తామామెను కోరామని ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)

కొత్త మంత్రిగా శ్రీ తోట రామస్వామిచేత గవర్నర్ శ్రీ పట్టంతామపిళ్లై పరిమాణ స్వీకారం చేయించినప్పటి దృశ్యం

సూడాన్‌లో పర్యటనకు రాష్ట్రపతి అంగీకారం

న్యూఢిల్లీ, మే 24

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ సూడాన్‌లో పర్యటించటానికి అంగీకరించారు. పర్యటనతేదీ తరువాత నిర్ణయించబడుతుంది.

సూడాన్ ప్రెసిడెంటుభారత దేశంలో అధికార పర్యటనకై వచ్చినపుడు, రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌ను సూడాన్‌లో పర్యటించటానికి ఆహ్వానించినట్టు పర్యటనానంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలోవుంది.

ఈజిప్టుకు రష్యా 10 కోట్ల పౌనుల రుణ సహాయం

కైరో, మే 24

ఈజిప్ట్ ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు సుమారు 820 లక్షల స్టెర్లింగు పౌనుల వరకు రష్యా రుణసహాయం అందజేయనున్నట్టు అల్ అహ్రామ్ పత్రిక నేడు ప్రకటించింది.ఈ ప్రణాళిక 1965 లో ఆరంభమవుతుంది.

రెండు లక్షల ఎకరాల భూమిని సాగుకు అనువైనదిగా చేసే కృషిలో పాల్గొనడానికి,అవసరమైన కొత్త కార్యాలు సమకూర్చడానికి రష్యా అంగీకరించినట్టు అల్ అహ్రామ్ పత్రిక తెలిపింది.

అత్యంత అధునాతన శాస్త్రీయపద్ధతులలో 10వేల ఎకరాలను సాగుకు యోగ్యమైనభూమిగా రూపొందించడానికి [illegible] యించారు.

నగరంలో ఉష్ణోగ్రత

హైద్రాబాద్, మే 23

గరిష్ఠ	102.2 (f)
కనిష్ఠ	75.2 (f)

"కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమన్నదే మా దృఢ విధానం"

17 మంది నేషనల్ కాన్ఫరెన్స్ శాసన సభ్యుల ప్రకటన

శ్రీనగర్, మే 24

కాశ్మీర్ ఇండియాలో అవిభాజ్యమైన ప్రాంతమని నేషనల్ కాన్ఫరెన్స్ మొదటినుండి భావిస్తున్నదని, ఇప్పటికీ అదే అభిప్రాయంతో ఉన్నదని కాశ్మీర్ శాసన సభకుచెందిన 17మంది సభ్యులు నిన్న ఇక్కడ వక్కాణించారు.

వీరు నిన్న జమ్మూలో సమావేశమై ఈ పరిస్థితిని మార్చడానికిజరిగేయత్నం మొత్తం భారతఉపఖండంలో శాంతి సామరస్యాలకు తీవ్ర ప్రమాదకరంగా పరిణమించగలదని తీర్మానం అమోదించారు ఆ తీర్మానాన్ని ఇక్కడవిడుదల చేసారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. యం సాదిక్, ఇటీవల ప్రకటనలో నేషనల్ కాన్ఫరెన్స్ విధానాలను ధైర్యంగా ప్రకటించినందుకు తాము సంతసిస్తున్నామని తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశానికి హాజరైన వారిలో శ్రీ జి.ఎల్. డోగ్రా మహమ్మద్ ఇక్బాల్, శ్రీ జితేంద్రదేవ్, శ్రీ వియారాసింగు, శ్రీ రౌనక్ సింగ్, శ్రీ గుల్జారీఅహమ్మదు శ్రీ రామ్‌చంద్ ఖజూరియా ఉన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యులు ప్రతి ఒక్కరు ప్రాణప్రదంగా భావించి, తీవ్ర ప్రతికూల సమయాలలో సైతం అనుసరించిన విధానాల విషయంలో కొన్ని సందేహాలు తలఎత్తుతున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

వివాహాది శుభ సందర్భాలకు

పులెన్ - రేయాన్ సూటింగ్స్

100 % టెరిలీన్

పురుషులకు కావలసిన ఇతర వస్త్రాలు వచ్చాయి

ఆర్. వెంయోజీ

హెచ్. ఓ: పత్తర్ గట్టి. హైదరాబాద్

బ్రాంచీలు

స్టేషన్ రోడ్, అఫిస్ పరిసర్, హైదరాబాద్.
సుల్తాన్ బజార్, చిక్కడ్‌పల్లి, హైదరాబాద్

(BAP)

వివిధ పథకాలపై ప్లానింగ్ కమిషన్ నిర్ణయాలు

500కోట్ల వ్యయంతో మైనర్ ఇరిగేషన్ పనుల క్రింద 160లక్షల అదనపుభూమి సాగుకుయత్నం

న్యూఢిల్లీ, మే 23

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయోత్పత్తిలో అధిక [illegible] ప్లానింగ్ కమిషన్ సమావేశాలలో అనేక నిర్ణయాలు గైకొన్నారు.

మైనర్ ఇరిగేషన్, భూసార పరిరక్షణ, రసాయనిక ఎరువుల ఉత్పత్తి పంపిణీ, మొక్కల సంరక్షణ, విత్తనాల అభివృద్ధి. మొదలైన వాటికి సంబంధించిన కార్యక్రమాలను భారీ యెత్తున చేపట్టి అమలు పరచడానికి వీలైన కార్యక్రమాలన్నిటికోసం ఆర్థిక వనరులు చేకూర్చడంపై సభ్యులు ఏకాభిప్రాయం ప్రకటించినట్టు తెలుస్తున్నది.

4వ ప్రణాళికలోను, 5వ ప్రణాళికలోను వ్యవసాయాభివృద్ధి పరిమాణం కనీసం యేటా 5శాతమైనా ఉండాలని ప్లానింగు కమిషన్ సభ్యులు ఆశాంక్షిస్తున్నారు. సాంకేతికంగా సాధ్యమైతే యేటా 6శాతం అభివృద్ధిని సాధించడానికి లక్ష్యశుద్ధితో గట్టి ప్రయత్నాలు జరగాలని కూడా సభ్యుల సంకల్పం. 1961-75 మధ్యకాలంలో వ్యవసాయోత్పత్తిని ద్విగుణీకృతం చేసి ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడం అవసర పారిశ్రామిక ముడిసరుకులు సమకూర్చుకోవడం, విదేశమారక ద్రవ్య వనరులను అభివృద్ధి పరచుకోవడం ఇజ్జాయిగా పెట్టుకోవాలని ప్లానింగ్ కమిషన్ నిశ్చయించింది.

ప్లానింగ్ కమిషన్ సమావేశాలకు ఆహార, వ్యవసాయ, సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖల సీనియర్ అధికారులు హాజరైనారు. కమిషన్ సభ్యుడు శ్రీ తర్లోక్ సింగ్ కూడా చర్చలలో పాల్గొన్నారు. వ్యవసాయ విభాగం ఇన్‌చార్జిగా ఉన్నసభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నాలుగవ ప్రణాళికలో అదనంగా కోటి 60 లక్షల యకరాల భూమిని మైనర్ ఇరిగేషన్ కిందికి తీసుకురావాలనికూడా కమిషన్ సభ్యులు నిశ్చయించారు. ఇందుకుగాను 500 కోట్ల పెట్టుబడి అవసరముంది. ప్రస్తుతం ఉన్న చిన్ననీటి వనరుల మరమ్మతుల కోసం కూడా అవసరనిధులను ప్రత్యేకంగా కేటాయించాలని కూడాప్లానింగు కమిషన్ నిర్ణయించింది.

భూసార పరిరక్షణకై చిందరవందరగా కార్యక్రమాలు చేపట్టడంకంటె పూర్తిగా నదీ ముండలాలను తీసుకోవడం జరగాలని కమిషన్ రాష్ట్రాలను కోరనున్నది, 1970-71 సంవత్సరంకల్లా 28కోట్ల యకరాల అదనపుభూమిని భూసారపరిరక్షణ కార్యక్రమం క్రిందకు తీసుకురావాలని కూడా నిర్ణయించారు

భారీ యెత్తున అమలు పరచవలసిన ఈ కార్యక్రమాలకోసం అవసర నిధులు దిగి శిక్షణ ఇవ్వడానికి తక్షణ చర్యలు గైకొనాలని కూడా నిర్ణయించారు

కోటిటన్నుల నత్రజని ఎరువులు 60 లక్షల భాస్వరపు ఎరువులు నాలుగవ ప్రణాళిక ఆఖరు వరకల్లా ఉత్పత్తి చేయడానికిసర్వయత్నాలుసాగించాలని నిర్ణయించారు. రసాయనిక ఎరువుల నూతనకర్మాగారంఉత్పత్తిప్రారంభించడానికిమూడేళ్లు పట్టిన విషయం దృష్టియందుంచుకొని అవసర సంఖ్యలో కొత్త కర్మాగారాల స్థాపన కోసం లైసెన్సులు తక్షణ మంజూరు చేయవలసిన అవసరాన్ని కమిషన్ నొక్కి చెప్పింది. వివిధ ఎరువుల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని. అందువల్ల ఎరువులను రైతులు కొనడానికి వీలు పర్చడగలదని కమిషన్ అభిప్రాయపడింది.

సాగుబడికిందఉన్న భూమిలో 16 కోట్లయకరాలలోనైనా మొక్కల సంరక్షణ పథకాన్ని అమలు పరచాలని ప్లానింగ్ కమిషన్ సంకల్పించింది. నాలుగవ ప్రణాళిక ఆఖరువరకల్లా నీటిపారుదల సౌకర్యాలు ఉన్నప్రాంతాలు. వరి గోధుమ, ప్రత్తి, చెరకు, నూనెగింజల సాగుబడికింద ఉన్నవర్షాధార పుహామీ గల ప్రాంతాలలో ఈపథకాన్ని అమలు పరచాలని ప్లానింగ్ కమిషన్ ఉద్దేశిస్తున్నది.

బిల్లస్థాయిలోను, బ్లాకుస్థాయిలోను సాంకేతిక సిబ్బందిని హెచ్చించి అన్ని ప్రాంతాలకు సాంద్ర వ్యవసాయ పథకాన్ని విస్తరించి మేలిరకం విత్తనాలను సరఫరా చేయడానికి ప్లానింగు కమిషన్ ఒక కార్యక్రమాన్ని రూపొందించింది.

మూడవ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు నెరవేరకపోవడానికి పారిశ్రామిక రంగంకూడా కారణమని రసాయనిక ఎరువుల ఉత్పత్తి లక్ష్యం నెరవేరక పోవడంవల్లకూడా వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలు దెబ్బతిన్నాయని నాలుగవ ప్రణాళికలోను అయిదవ ప్రణాళికలోను ఈలోపాలువస్తరణ జరుగరాదని చర్చల సందర్భంలో ప్లానింగు కమిషన్ సభ్యులు హెచ్చరించారు.

లాస్ ఏంజిల్స్‌కు చవాన్ పయనం

కేపీ కెన్నెడీ, మే 23

రక్షణమంత్రి శ్రీవైబి చవాన్ నేడిక్కడనుండి లాస్ ఏంజెల్స్‌కు బయలుదేరివెళ్ళారు.

శ్రీ చవాన్ గౌరవార్థం, అంతరిక్షశాఖాధికారులు నిన్న రాత్రి విందు చేశారు. లాస్ ఏంజిల్స్‌లోని అంతరిక్ష సంస్థలను విమానవంస్థలను శ్రీ చవాన్ సందర్శిస్తారు.

ఎన్నికల కొట్లాటలో ఆరుగురికి గాయాలు

గుంపును చెదరగొట్టడానికి పోలీస్ లాఠీచార్జి: బుద్దారంలో సంఘటన

వరంగల్, మే 24

ములుగు తాలూకాలోని బుద్దారం గ్రామంలో గత శుక్రవారంనాడు ఉదయం ప్రజలపైపోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేసినట్టు నేడుఇక్కడకు చేరిన అధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

ప్రజా సమూహాన్ని చెదరగొట్టే నిమిత్తం గాలిలోకి పోలీసులు కాల్పులు కూడా జరిపినట్టు ఆ వార్త ద్వారా తెలుస్తున్నది,

ఈ సంఘటనలో జనవష్టం సంభవించినట్టు ప వార్తలు లేవు.

పంచాయతీ ఎన్నికల తరుణంలో ఇరువర్గాలు సంఘర్షణకు తలపడిన ఫలితంగా ఈ సంఘటన జరిగిందనీ, ఇరువర్గాలూఇద్దరు అన్నదమ్ముల నాయకత్వంలో ఉన్నాయనీ వరంగల్ జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ జి. ఎస్. రెడ్డి తెలిపారు. ఒక వర్గంవారు ఊరేగింపుగావెళ్ళి ప్రత్యర్థివర్గ నాయకుడైన శ్రీ మాధవరావుపై దాడిచేసినట్టు కనిపిస్తున్నది. ఆయనను తీవ్రంగా కొట్టినట్టు ఆరోపించారు పోలీసులు జోక్యం చేసుకొని గుంపును చెదరగొట్టడానికి యత్నించారు. వారే పోలీసులపై రాళ్ళు రువ్వినట్టు తెలుస్తున్నవి ముగ్గురు పోలీసులతో సహా ఆరుగురు గాయపడ్డారు. పరిస్థితి చేతులు దాటుతుండడం కనిపెట్టి పోలీసులుస్వల్పంగా లాఠీ చార్జి చేసారు. అప్పటికి గుంపు చెదరనందువల్ల గాలిలోకి పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ సందర్భంలో 16 మందిని పోలీసులు నిర్బంధించారు.

వరంగల్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా బుచ్చయ్య

వరంగల్, మే 24

వరంగల్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా, శ్రీ ఆరెల్లి బుచ్చయ్య ఎన్నికయ్యారు, శ్రీ పి. ఉమారెడ్డి రాజీనామా యివ్వడంవలన ఈ యెన్నిక అవసరమైంది. మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షత పదవికి శ్రీ ఉమారెడ్డి ఇప్పుడు అధికారికంగారాజీనామా యిస్తారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి యెన్నికను పర్యవేక్షించారు శ్రీ బుచ్చయ్యను మాతన నాయకుడుగా ఎన్నుకోవాలని ఆయన మొదట సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఢాకాలో చైనా దౌత్య కార్యాలయం

ఢాకా, మే 23

కమ్యూనిస్టు చైనా, ఢాకాలో అతిత్వరలో ఒక దౌత్య కార్యాలయాన్ని తెరుస్తుందని నిన్న ఇక్కడ తెలియజేశారు,

కరాచీలో రాయబార కార్యాలయమేకాక, తూర్పు పాకిస్తాన్‌లో దౌత్యకార్యాలయాన్ని కూడా చైనా కొల్పుతున్నది మొదటిదేశం కమ్యూనిస్టు చైనాయే.

ప్రెసిడెంటు అబూద్ జూరిచ్ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 24

సూడాన్ ప్రెసిడెంటు ఫరీక్ ఇబ్రహీం అబూద్ భారతదేశంలో నాలుగురోజుల అధికార పర్యటనను ముగించుకుని నేటి ఉదయం విమానంలో జూరిచ్ వెళ్ళారు

పాలం విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ తదితర ప్రముఖులు సూడాన్ ప్రెసిడెంట్‌కు వీడ్కోలు చెప్పారు.

ఆయన విమానంలో ప్రవేశించటానికి పూర్వం గౌరవాభివందనం స్వీకరించారు.

ప్రెసిడెంటు అబూద్ నంగల్‌లో ఒక రోజు పర్యటనను పూర్తి చేసుకొని నేటి ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు.

భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహుల విడుదలకు ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 24

అఖిల పక్ష కార్యాచరణసంఘం నడిపిన అదనపు భూమిశిస్తు విరింపు వ్యతిరేక సత్యాగ్రహం సందర్భంగా నిర్బంధంలోకి తీసుకొన్న రాజకీయ కార్యకర్తల నందరినీ విడుదల చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు.

సత్యాగ్రహోద్యమం విరమించిన రీత్యానూ, మళ్ళీప్రారంభించేఅవకాశం లేనందుచేతనూ ప్రభుత్వం నిర్ణయంగైకొన్నట్టు ముఖ్యమంత్రి విలేఖరులకు తెలియజేశారు.

36 మంది ఖైదీలను వెంటనే విడుదలచేస్తారు. మరో 28 మందినిర్బంధితులు ఉన్నత న్యాయస్థానాలలో అపీలు చేసుకొనివున్నారు. కాబట్టి, వారిపై తీర్పులువెలువడినవెంటనే వారి విషయమై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

దౌర్జన్యం జరిగిన నాలుగు కేసులలో తప్ప మిగిలినవన్నీ కేసులకూ ఈప్రభుత్వ నిర్ణయం వర్తిస్తుంది.

అఖిలపక్ష కార్యాచరణ సంఘం చేసిన విన్నపాన్ని అనుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయంగైకొన్నది.

ఇదేవిధంగా, జాతీయ పక్ష్యాగ్రహ సమితి కూడా సత్యాగ్రహాన్ని విరమించుకొన్నట్లు ప్రకటిస్తే ఆసమితి అధ్యక్షుడైన సత్యాగ్రహోత్సవం సందర్భంగా అరెస్టయిన వారిని కూడా ఇదేవిధంగా విడుదల చేయగలమని ముఖ్యమంత్రి ప్రకటించారు.

రాష్ట్రంలో 5వేల పంచాయతీలకు అంటే రమారమి మూడోవంతు పంచాయతీలకు పోటీలేకుండా ఎన్నికలు జరిగినందుకు ముఖ్యమంత్రి సంతృప్తి ప్రకటించారు.

పోటీలేకుండా ఎన్నికలు జరిగిన పంచాయతీలకు యివ్వదలచిన నగదు బహుమతులకు ప్రభుత్వానికి 1 కోటి 67 లక్షలు వ్యయమవుతుంది.

జూన్ 25 శాసన సభ సమావేశాలు

శాసనసభ వర్షాకాలపు సమావేశాలు జూన్ 25న గవర్నర్ పర్యవేక్షణంతో ప్రారంభమవుతాయనీ, అసెంబ్లీ నియోజక వర్గం నుండి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు సభ్యుల ఎన్నిక జూన్ 26వ తేదీనజరుగుతుందనీ, జూన్ 8వ కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

శ్రీ పి. వి. జి రాజు ఆరోగ్య పరిస్థితి మరింత మెరుగు

చండీగఢ్, మే 23

ఆంధ్ర ప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యం స్వల్పంగా అయినప్పటికీ క్రమంగా మెరుగవుతున్నదని కెనడాలోని మాంట్రియాల్ న్యూరోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ రాస్ ముసోయిన్ నేడు ఆయనను పరీక్షించిన తర్వాత అభిప్రాయపడినారు

(నంగల్ సమీపంలో కారు ప్రమాదంలో గాయపడిన వలితంగా గత 12 రోజుల నుండి శ్రీ రాజు స్పృహాలేని స్థితిలో ఇక్కడి పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్నారు.

డాక్టర్ రాస్, ముసోయిన్ ప్రత్యేక విమానంలో ఢిల్లీనుండి నేడే ఇక్కడికి వచ్చారు. మరో రెండురోజులు ఆయనఇక్కడ ఉంటారు.

శ్రీ రాజు పూర్తిగా కోలుకొంటారా అనే విషయంలో ఇప్పుడే ఏమీ చెప్పటం కష్టమని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అన్నారు. ప్రస్తుత మెరుగుదల కొనసాగిన పక్షంలో దీర్ఘకాలరోగ నివారణకి చాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

అమెరికా కెనడాలలో ఇటువంటి రోగులు చాలామంది బాగా కోలుకొన్నారని ఆయన అన్నారు.

ఈ రోజు సాయంకాలం జారీ అయిన ఒక వైద్య ప్రకటనలో ఈ విధంగా ఉన్నది: శ్రీ రాజు ఇంకాస్పృహాలేని స్థితిలోనే ఉన్నారు కాని కొద్దిగాకదులుతున్నారు. ఆయన శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు, నాడి సంతృప్తికరంగా ఉన్నాయి.

శ్రీ రాజుకు ప్రమాదం సంభవించిన వెంటనే గైకొన్నజాగ్రత్త, తర్వాత జరిపిన చికిత్స అద్భుతంగా ఉన్నాయనిడాక్టర్ రాస్ ముసోయిన్ అన్నారు. రోగిఇంకా విషమస్థితిలోనే ఉన్నప్పటికీ పరిస్థితి కొద్దిగా మెరుగైన సూచనలు కనిపిస్తున్నాయి.

డాక్టర్ బాలిగా భౌతికకాయానికి అంత్యక్రియలు

బొంబాయి, మే 23

ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎ. వి. బాలిగా భౌతికకాయానికి నేటి మధ్యాహ్నం ఇక్కడ దహనసంస్కారాలు చేసారు విద్యుచ్ఛక్తి సహాయంతో దహనసంస్కారాలు జరిపడానికి ఉపయోగించే యంత్రంమీటను శ్రీ వి కృష్ణ మీనన్ నొక్కారు. డాక్టర్ బాలిగాకు శ్రీ మీనన్ మిత్రుడు.

శ్రీ మీనన్, బొంబాయి మేయరు డాక్టర్ బి పి దిలిగి వెంటనాగా డాక్టర్ బాలిగా భౌతికకాయాన్ని అంతకుముందు ఊరేగింపుతో స్మశాన వాటికకు కొనివచ్చారు

న్యూఢిల్లీలోని సోవియెట్ రాయబార కార్యాలయం ప్రతినిధివర్గంతో సహా పెక్కుమంది నేడు జరిగిన అంత్యక్రియలకు హాజరైనారు.

ఆయన భౌతిక కాయాన్ని నేటి ఉదయమే లండన్ నుండి కొనివచ్చారు

బాలిగా భౌతికకాయంపై మహారాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి డాక్టర్ జకరియా పుష్పగుచ్ఛాన్ని ఉంచారు పెక్కు సంస్థల తరపున

(మిగతా 8వ పేజీలో)

దక్షిణదేశంలో బియ్యం ధర పెరుగుదలకు ఆంధ్ర వైతే బాధ్యుడు

కేంద్ర మంత్రి థామస్ ప్రకటన

ఎర్నాకులం మే 24

దక్షిణప్రాంతంలో ముఖ్యంగా కేరళలో బియ్యం ధర పెరగడానికి ఆంధ్ర ఉత్పత్తిదారుడు ధాన్యాన్ని నిల్వచేయడమే కారణం కావచ్చని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎ యం థామస్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ధాన్యాన్ని నిల్వచేస్తే అధికధరలు అధికంగలవనే ఉద్దేశ్యంతో వారు ఆ విధంగా చేసి ఉండవచ్చునికూడా ఆయన అన్నారు.

ఈ సమస్యను ఎలా పరిష్కరించవలసినదీ వచ్చేనెల 4.5 తేదీలలో బెంగుళూరులో జరుగనున్న దక్షిణరాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహారమంత్రులసమావేశంలో చర్చించగలరని ఆయన అన్నారు.

ఈ సంవత్సరంలో ఉత్పత్తి 8కోట్ల 84 లక్షల టన్నులవరకు ఉన్నప్పటికీ ఇప్పుడు ఈ విధంగా ధరలు పెరగడం పట్ల ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని ఆయన అన్నారు. తూనీటి ఉత్పత్తిని పట్టిచూస్తే దక్షిణ రాష్ట్రాలలోకూడా ధరలు ఈ స్థాయిలోకి పెరగవలసిన పని లేదని ఆయన అన్నారు.

మద్రాస్, మైసూర్, కేరళరాష్ట్రాలలో తూనీటుకూడా గత రెండు పంటకాలాలవలెనే ధాన్యం ఉత్పత్తి అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గత సంవత్సరంకంటె తూనీటు సుమారు అరు లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి అయినదనని ఆయన అన్నారు.

మార్కెట్ ధరకంటె సేకరణ ధర తక్కువగాఉన్న కారణంగా ధరలు ఈ విధంగా పెరగడానికి కారణంకావచ్చని ఆయన అన్నారు. వాస్తవికత దృష్టిలోఉంచుకోనే మణు ఒక్కంటికి రెండు రూపాయలచొప్పున సేకరణధర పెంచారు. ప్రస్తుత సేకరణధర పరవాయైనదిగా గిట్టుబాటయ్యే విధంగానూ ఉండాలనిఆయన అన్నారు. తెలివి కూడా 40 శాతం నుండి 25 శాతానికి తగ్గించారు. దాన్ని బట్టి చూస్తే ప్రస్తుతం ధరలు పెరగడానికి సేకరణ ఒక్కటే కారణం కావచ్చు అని తెలుస్తున్నదని ఆయనఅన్నారు.

నిల్వచేసి దేశంలోని ప్రజలందరకు పంపిణీ చేయవలసి ఉన్నందున మిగులు ప్రాంతాల నుండి బియ్యాన్ని సేకరించకుండా ఉండకూడదని ఆయన అన్నారు. బియ్యాన్ని దిగుమతి చేయటానికి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు.

దక్షిణరాష్ట్రాలలోని కొరత ప్రాంతాలకు బియ్యం రవాణాచేసే విషయాన్ని గురించి ఆంధ్రప్రదేశ్ ఆహార మంత్రితో చర్చించామని శ్రీ థామస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు అధికంగా ధాన్యం రవాణా అవుతున్నదనీ మిల్లు యజమానులకు తగినంతగా బియ్యం అభ్యం కావడంలేదనీ తమకు తెలిసినందువల్ల రవాణాపై కొన్ని నిర్బంధాలు విధించామని ఆయన సెప్పినట్టు థామస్ తెలిపారు. ధాన్యం మీద లెవీ లేదు కాబట్టి దానినే రవాణాచేస్తే లెవీ నుండి తప్పించుకోవచ్చని వర్తకులుచూశారనీ అదికూడా ధరల పెరుగుదలకు కారణంకావచ్చని ఆయన అన్నారు బియ్యంపై లెవీ విధించిన విషయం ఎ శకులకు విదితమే

బియ్యం మామూలుగా రవాణా అయ్యేట్టు చూస్తానని ఆంధ్రప్రదేశ్ మంత్రి హామీనిచ్చినట్టు అయన తెలిపారు ధాన్యంపై లెవీ విధించడానికి కూడా కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

జాతీయ నాయకునిపై దక్షిణాఫ్రికా ప్రభుత్వ గృహ నిర్బంధం

డర్బన్ మే 24

నోబెల్ బహుమతి గ్రహీత ఆఫ్రికా జాతీయ నాయకుడూ అయిన ఆల్బర్ట్ లుథులి తన జీవితాన్ని చాటి మళ్లీ ఎదేళ్ళ వరకూ స్థానిక పట్టణంలో ప్రవేశించరాదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం మళ్ళీ విచేధాజ్ఞలు విధించింది.

ఇక్కడకు ఉత్తరాన గ్రేట్ విల్ వద్దగల జీవితంలోనే ఆయన ఉండాలని ఎదేళ్ళ క్రితం దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిషేధం విధించింది ఆ నిషేధాజ్ఞల కాలపరిమితి రేపటితో పూర్తికానుండగా మళ్ళీ కొత్త ఆజ్ఞలను ప్రభుత్వం జారీచేసింది.

రామస్వామిని మంత్రిగా నియమించినందుకు తెలగ సంఘం హర్షం

హైదరాబాద్, మే 24

ప్రముఖ కాంగ్రెస్‌వాది శ్రీ తోట రామస్వామికి మంత్రి మండలిలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికి, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపుచున్నట్టు రాష్ట్రీయ తెలగ (బలిజ) మహాజన సంఘం ఒక ప్రకటన చేసింది

"బలిజకుల ప్రతినిధికి మంత్రివర్గంలో స్థానంకల్పించటంలో శ్రీయుతులు కాసు బ్రహ్మానంద రెడ్డి నీలం సంజీవరెడ్డి ప్రభృతులు గైకొనిన చర్యను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము"

కాపు మున్నూరుకాపు మొదలైన ఇతర కులాలలోని అత్యంత సమర్థులకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని ఈ కులాలకు చెందినవారు దేశం కోసం అమూల్యమైన త్యాగాలు చేశారని పై ప్రకటనలో పేర్కొన్నారు.

రామకృష్ణాపూర్ శరణార్థుల శిబిరం

రామచంద్రారెడ్డి సందర్శన

హైదరాబాద్, మే 24

రెవెన్యూ మంత్రి శ్రీ మాశెట్ల రామచంద్రారెడ్డి ఈనెల 21న ఆదిలాబాదు జిల్లా రామకృష్ణాపూర్ గ్రామంలోని శరణార్థుల కాలనీ సందర్శించారు. తూర్పుపాకిస్థాన్ నుండి వచ్చిన 100 శరణార్థుల కుటుంబాలకు అక్కడ పునరావాసం కల్పించారు.

శరణార్థులకు స్థానిక అధికారులు కాలరీ అధికారులు చేసిన ఏర్పాట్లపట్ల మంత్రి సంతృప్తి ప్రకటించారు మంత్రి వెంట జిల్లాకలెక్టరు, కాలరీ అధికారులు కూడా వచ్చారు.

కొందరు శిబిరవాసులను పలకరించి వారి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు,



ఆర్. టి. సి. చైర్మన్ వై సి అడ్మిరల్ రామదాస్ కటారి బర్మాలో రాయబారిగా నియుక్తులై వెళ్ళనున్నసమయంలో కార్పొరేషన్ సిబ్బంది ఆయనకు వీడ్కోలు నిచ్చినప్పటిదృశ్యం

ఉమ్మడి చిత్ర నిర్మాణపు ఏర్పాట్లకోసం అమెరికాలో దేవానంద్ ప్రయత్నాలు

న్యూయార్క్, మే 24

ప్రఖ్యాత హిందీ నటుడు దేవానంద్ బుధవారంనాడు ఇక్కడ మాట్లాడుతూ భారత-అమెరికన్ ఉమ్మడి చలన చిత్ర నిర్మాణ గురించిన వివరాలను త్వరలో వెల్లడించగలవన్న ఆశాభావాన్ని ప్రకటించారు "ఇది నా ఫిల్ము జీవితంలో అత్యద్భుతమైన అధ్యాయం కావచ్చు"నని నిర్ణయించారాయన.

అమెరికా విదేశాంగ శాఖవారి ఆధ్వర్యాన జరిగిన కీ) దేవానంద్ పర్యటన సమాప్తమైంది అయితే ఉమ్మడి చిత్ర నిర్మాణపు ఏర్పాట్లకు తుది మెరుగులు దిద్దేనిమిత్తం ఆయన మే 30 వ తేదీ వరకూ అమెరికాలోనే ఉంటారు

ఈ కొత్తచిత్ర నిర్మాణంలో లభించిన సహకారానికి తనకెంతో సంతోషంగా ఉన్నదని చెప్పారాయన. "నేను హాలీవుడ్ సందర్శించాను, చలనచిత్ర రంగానికి చెందిన అనేకమందిని కలుసుకొన్నాను. నేను చూచిందంతా నాకెంతో ముచ్చట గొల్పింది. మేము తలపెట్టిన ఉమ్మడి చిత్ర నిర్మాణంలో ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో వ్యవహరిస్తాము. అన్నారు దేవానంద్.

దేవానంద్ జీవితచిత్రం అయిన "గైడ్" కూడా భారత-అమెరికాల ఉమ్మడి నిర్మాణమే వచ్చే అక్టోబరులో న్యూయార్కులో ఈ చిత్రప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుగుతుంది. దేవానంద్ ఈ వర్ణనల సందర్భంలో ఈ చిత్రాన్ని న్యూయార్క్‌లోనూ, లాస్ ఏంజిలెస్‌లోనూ ప్రత్యేకంగా ప్రదర్శించటం జరిగింది.

"ఈ చిత్రాన్ని గురించి ప్రతిఒక్కరు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇందుకు నా కెంతో సంతోషంగా ఉంది" అన్నారాయన. ఈ ప్రత్యేక ప్రదర్శనల ఫలితంగా ఈ చిత్రం నిడివిని అమెరికన్ అభిరుచులకు తగినట్టుగా 15 నిమిషాలు తగ్గించబడిందని చెప్పారు.

బ్రాండీస్ యూనివర్సిటీలో తాను గడిపిన మూడు రోజులలో లభించిన స్వాగత సత్కారాలు తన పర్యటనలోని అద్భుత విషయాలలోఒకటని శ్రీ దేవానంద్ చెప్పారు:

యూనివర్సిటీలోనే బస చేశాను. అక్కడే భోంచేశాను. అక్కడ గడిపిన వంత కాలం నేనూ ఒక విద్యార్థినే అనుభూతి కలిగింది. అమెరికాలో యువతరం వారిని గురించి బాగా తెలుసుకోగలిగాను" అన్నారు.

"అక్కడ నేను చూసినదల్లా నాకు బాగా నచ్చింది మూడు రోజుల అనంతరం నేను వెళ్లేటప్పుడు విద్యార్థులు అధ్యాపకులు నాకు హృదయ పూర్వకమైనవీడ్కోలిచ్చారు అనేకఇతర విశ్వవిద్యాలయాలను కూడా నేను సందర్శించాలనుకున్నాను. హెచ్చుసమయం విద్యార్థుల తోనే గడిపాను" అని చెప్పారు శ్రీ దేవానంద్.

ఆ యూనివర్సిటీలో ఆయన ఉన్నది కొద్ది రోజులే అయినా ఆరు విద్యార్థి సంఘాల సమావేశాలలో ఉపన్యసించటానికి ఆయన ఒప్పుకొని నట్టు తెలిపారు. శ్రీ దేవానంద్ ఒక దఫా టెలివిజన్‌లో కూడా గోష్ఠి జరిపారు అంకా విద్యార్థులతోనూ అధ్యాపకులతోనూ అనేక పార్టు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు

"నేను ఒక అధ్యాపకుణ్ణేనన్న భావం నాకు కలిగింది. నేటి భారతదేశాన్ని గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ప్రతి ఒక్కరిలోనూ కనపడింది. చాలమంది అమెరికన్లకు నేటి ఇండియా పరిస్థితి అంతగా తెలియదు కాబట్టి. వారికి వాస్తవ పరిస్థితులను వివరించటం ద్వారా నా దేశానికి నేను సేవ జేస్తున్నానన్న భావం కలిగింది" అని అన్నారాయన.

"భారత దేశం నిముష నిముషానికి ప్రగతి పథాన ముందడుగు వేస్తున్నదని వారికి చెప్పారు. ఇండియా వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవటంలో వారు చూపిన ఆసక్తి నాకు ముదావహమని పించిందన్నారు శ్రీ దేవానంద్.

"ఆయా దేశాల వ్యక్తుల మధ్య ఇటువంటి సంబంధాలు ఎంత ప్రాముఖ్యమైనదీ నాకిప్పుడు బాగా అవగాహనవుతున్నది ఇష్టాగోష్ఠిగా, నిర్మొహమాటంగా స్నేహభావంతో మాట్లాడుకోవటంవల్ల పరస్పర సద్భావం ఆకళింపు వృద్ధి అవుతాయి దేశాల మధ్య సంబంధాలను పెంపొందించుకోటానికి ఇంత సులభమైన, అమూల్యమైన, కార్యక్రమం మరొకటి లేదు" అన్నారు శ్రీ దేవానంద్.

బ్రాండీస్ యూనివర్సిటీ అధ్యక్షుని కోరికననుసరించి 40 నిమిషాలు పట్టే టేపు రికార్డింగు ఉపన్యాసమివ్వటం నా పర్యటనలోని ఒక విశేషాంశం అన్నాడు శ్రీ దేవానంద్.

"ఇండియానుగురించి నేను చేసినఉపన్యాసాలలో ఒకదాన్నినిన్న ఆ యూనివర్సిటీ అధ్యక్షుడు నల్గురు అమెరికన్ విద్యార్థులతో ఒక గోష్ఠికి నన్ను ఆహ్వానించారు. యూనివర్సిటీలోని ఆయా తరగతుల విద్యార్థులు తమతమ ప్రశ్నలను ఈ నల్గురు విద్యార్థులకూపంపారు. ఇవి అతి క్లిష్టమైన భావ ప్రేరకమైన ప్రశ్నలు. ఈ గోష్ఠి శాలూకు టేపు కాపీలను యూనివర్సిటీ గ్రంథాలయానికి; తదితర సంస్థల వారికీ, ఇండియాపై ఒక ప్రామాణిక ప్రసంగంగా పంపుతారని వారు చెప్పారు.

"ఆ యూనివర్సిటీ నా హృదయాన్ని ఆకర్షించింది. దాని జ్ఞానాలు నా హృదయఫలకం నుంచి ఎన్నటికీ చెరిగిపోవు" అన్నారు శ్రీ దేవానంద్,

స్వదేశానికి వెళ్లాలన్న ఆతృతను శ్రీ దేవానంద్ వెల్లడించారు. "అక్కడ ఫిల్ముల్లో నాకోసం ఆగిపోయినవని ఎంతోఉన్నది అక్కడి మిత్రులు నాకోసం ఎదురుచూస్తున్నారు. అమెరికాను గురించి అక్కడ చెప్పవలసిన సంగతులు ఎన్నో ఉన్నాయి. అయితే "డిగైడ్" చిత్రం విడుదల సందర్భంలో మరొకసారి అమెరికా సందర్శిస్తాను. మళ్ళీ ఇక్కడ మిత్రులను కలుసుకోంటాను" అన్నారా హిందీ నటుడు.

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ ఒప్పందం తగదు

స్వామి సమర్పణానంద్ సలహా

సికిందరాబాద్, మే 24

భారత-పాకిస్తాన్‌ల మధ్యన 'నిర్యుద్ధ ప్రకటన' జరగాలనే భావనతో కాలం గడపటం కంటె, ప్రధాని నెహ్రూ "పంచశీల" వలె పదవీ విరమణచేసి శాంతి యుత సత్యాగ్రహుల జట్టునకు నాయకత్వం వహించి పాకిస్తాన్‌కు వారినితీసుకొనివెళ్లాలని స్వామి సమర్పణానంద మహారాజ్ ఇక్కడ ప్రకటించారు.

సికిందరాబాద్ ఆర్యసమాజ్ 68వ వార్షికోత్సవ సందర్భంలో మహబూబ్ కాలేజి గ్రౌండ్స్‌లో (సికిందరాబాద్) ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో నిన్న సాయంత్రం స్వామిజీ ఉపన్యసించారు.

పాకిస్తాన్ ద్విజాతి సిద్ధాంతాన్ని విడనాడితేనేగాని నిర్యుద్ధ ప్రకటన జరగదని స్వామిజీ చెప్పారు. చిట్టచివరికి ఐక్యరాజ్యసమితి కూడా ఈ సమస్యను పరిష్కరిస్తూ దక్షిణ ఆఫ్రికా సందర్భంలో వ్యవహరించిన విధంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేయలేక పోయిందని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ద్విజాతి సిద్ధాంతాన్ని విడనాడితేనేగాని భారత దేశం పాకిస్తాన్‌తో ఎట్టి సంబంధాలు పెట్టుకోకూడదు. భారత దేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ చేసే దుష్ప్రచారాన్ని అరికట్టటానికి ఇదే ప్రశస్త మార్గం. శ్రీ స్వామిజీ భారతదేశంలోని ఓటర్లను గురించి ప్రస్తావిస్తూ. వారు సంకుచితమైన వివాదాలను అధిగమించి వివేకవంతంగా తమ వోటింగు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. కొన్ని పార్టీలు నినాదాలద్వారా చేసే ప్రచారానికి ఓటర్లువశ్యులు కాకూడదు దేశంలోని వివిధ స్థాయిలలోను అనేకమంది పేరులు పాడుకొనివుంటే ఈ పరిస్థితికి ఓటరులే కారకులు. ఓటరు అర్హులైన వ్యక్తులను ఎన్నుకోవటంలో విచక్షణను ఉపయోగించాలి. ఓటర్లు వివేకవంతులైననాడు దేశంలోని పరిస్థితి బాగుపడుతుందని స్వామిజీ వక్కాణించారు. దేశంలోని ఆర్థిక సుస్థిరత్వానికి ప్రజల సమన్వయభావం నెలకొనటం అవసరం

ప్రారంభంలో పండిత శివకుమార్ ప్రసంగిస్తూ, పదవీ విరమణ చేసినవారు తమ విశ్రాంతికాలాన్ని సంఘసేవకు వినియోగించాలని చెప్పారు.

గుంటూరులో రోడ్ల మరమ్మతులకు ఐదు లక్షలు మంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, మే 24

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శ్రీ రత్నబోలు హనుమయ్య అధ్యక్షతన జరిగింది.

రోడ్లు, బాటి మరమ్మతులు, నిర్వహణ (శ్రీ దరు లీలలకు ప్రైగా ఎస్టిమేటును మంజూరు చేయడం జరిగింది

గాంధీ పార్కులో పారిశ్రామిక ప్రదర్శనను నడుపుటానికి నిమిత్తం కాలేజీ సేవా సమితికి అనుమతి ఇచ్చినందుకు అభ్యంతరం తెలియజేయాలా, దానినితిరిగి ఎందుకు తీసుకోనగూడదో తెలియజేయవలసినదిగా కోరుచూ కలెక్టరు వ్రాసిన లేఖపై, కౌన్సిలులో తీవ్రంగా తర్జన భర్జనలు జరిగినవి.

శ్రీ వై తిరుపతయ్య మాట్లాడుతూ చెయిర్మన్ పదవికి నియంత్రత్వం పనూనూన్నదనీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన ప్రజాస్వామ్య సంస్థలు మనలేవని అన్నారు చెయిర్మన్ వాగ్దానం చేయటంవల్లగాంధీపార్కు పై జరిగిన చర్చ ముగించింది.

మునిసిపల్ భవనాలలో పదిమంది జాతీయనాయకుల చిత్రాలు పెట్టడానికి కౌన్సిల్ రు 2వేలు మంజూరు చేసింది

క్రమంగా కిరసనాయిల్ దీపాలు తీసివేసి వాటిస్థానేవిద్యుచ్ఛక్తిదీపాలుపెయటానికి ప్రయత్నాలు జరుగగలవని శ్రీరత్నబోలు హనుమయ్య అన్నారు.

పాకిస్తాన్ బౌద్ధుల పరిస్థితిపట్ల సింహళం ఆందోళన

కొలంబో మే 24

తూర్పుపాకిస్తాన్‌లోని బౌద్ధులపట్ల నిరాదరణ చూపారన్న వార్త గురించి వేలాదిమంది భారతదేశానికి వలస రావటం గురించి వివరాలు తెలుపవలసినదిగా న్యూఢిల్లీలోని తమ దేశ హైకమిషనర్‌ను సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే నిన్న కోరినట్లు తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో వాస్తవిక పరిస్థితిని గురించి వాకబు చేయవలసినదిగా పాకిస్తాన్‌లోని హైకమిషనర్‌ను కూడా శ్రీమతి భండారనాయకే ఆదేశించినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లోని బౌద్ధుల పరిస్థితిపట్ల సింహళం ఆందోళన చెందుతున్నదని పాక్ ప్రభుత్వానికి ఇదివరకే తెలిపినదని ప్రభుత్వ సర్కారువారు అన్నట్టు పత్రికా వార్తలవల్ల ఇక్కడ తెలియవచ్చింది.

వాస్తవిక పరిస్థితి తెలుసుకొనే నిమిత్తం ఉల్లంలోని సింహళ హైకమిషనర్ శ్రీ అమరసింగు మూడు రోజుల పాటు త్రిపురలో పర్యటించారు.

లియోపోల్డ్‌విల్‌లో కర్ఫ్యూ ప్రకటన

లియోపోల్డ్‌విల్, మే 24

లియోపోల్డ్‌విల్‌లో శుక్రవారం రాత్రి బాంబుప్రేలుడు సంఘటనఅనంతరం సూర్యాస్తమయం మొదలు సూర్యోదయం వరకు పట్టణమంతటా కర్ఫ్యూ విధించినట్టు నిన్న ప్రకటించారు.

శుక్రవారం రాత్రి సంభవించిన నాలుగు బాంబుప్రేలుడు సంఘటనలో కాంగో పౌరుడు ఒకరు మరణించారు మరి ఏడుగురు గాయపడ్డారు.

పునరావాస కల్పనకు శరణార్థుల సహకారం అవసరం: త్యాగి విజ్ఞప్తి

కలకత్తా మే 24

పునరావాస సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వంతో శరణార్థులుసహకరించాలని కేంద్ర మంత్రి శ్రీ మహావీర్ త్యాగి నిన్న విజ్ఞప్తి చేసారు

అధిక సంఖ్యలో వస్తున్న వారికి పునరావాసం కల్పించడం పెద్ద సమస్యఅని శరణార్థులు కూడా సహకరిస్తే తప్ప వారికి స్థిరనివాసం కల్పించడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయజాలదని ఆయన అన్నారు.

హస్నాబాద్ రైల్వే స్టేషన్‌కు కొత్తగా శరణార్థులు వచ్చిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయనపై విధంగా అన్నారు.

శరణార్థులు వీలయినంత త్వరలో పునరావాసం కల్పించడానికి కాయకష్టులా కృషి చేస్తున్నప్పటికీ కార్యక్రమం పూర్తికావడానికి కొంత కాలం పడుతుందని ఆయన అన్నారు.

నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి వ్యవసాయానికి అనువైన భూమిని సాగుకువనికివచ్చే విధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని. అయితే ప్రతి ఒక్కరికీ భూమిని కేటాయించడం అసాధ్యమనీ ఆయన అన్నారు. అందువల్ల ఇతర వృత్తులను కూడా శరణార్థులు చేపట్టాలని ఆయన అన్నారు. నిబంధనలకు అంగీకరిస్తామని శిబిరాలను వదలివచ్చిన వారు అంగీకరిస్తే వారిని తిరిగిఅక్కడకు పంపగలమని ఆయన అన్నారు.

షక్కర్ నగర్‌లో 25న చెరకు ఉత్పత్తిపై చర్చాగోష్ఠి

హైదరాబాద్, మే 24

ప్లానింగ్, పంచాయతీరాజ్ మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి, షక్కర్ నగర్‌లోని నిజాం చక్కెర ఫ్యాక్టరి ఆవరణలో "చెరకు ఉత్పత్తి"పై రెండు రోజుల చర్చాగోష్ఠిని మే 25వ తేదీ ఉదయం గం 8-30లకు ప్రారంభిస్తారు.

ఉపన్యాసగోష్ఠి మూడు విభాగాలుగా విభజించబడి, భూములను సారవంతం చేయటం దగ్గరనుండి, చెరకు ఉత్పత్తివరకు చర్చిస్తుంది.

మంత్రిత్వ శాఖల మార్పులు

(1వ పేజీ తరువాయి)

అన్నారు.

స్టేట్ మంత్రులకు చాలా ముఖ్యమైన శాఖలు అప్పగించారు గనుక స్టేట్ మంత్రి కేబినెట్ హోదాకలమంత్రిలవనే తేడాకు స్వస్తిచెబుతారాని ప్రశ్నించగా ప్రస్తుతం అవిషయపై ఏమీ చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

తోట రామస్వామి ప్రమాణస్వీకారం

68 సంవత్సరాల వయస్సుగల శ్రీ తోట రామస్వామి నేడు మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై ప్రమాణస్వీకారాన్ని చేయించారు. శ్రీ రామస్వామి రాజ్యాంగ బద్ధమైన, ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థలో సర్వత్రా విజయం కలుగుగాక అని గవర్నర్ దీవించారు.

అతి నిరాడంబరంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర మంత్రులు, అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ చైర్మెన్ ఇతర ప్రముఖులు హాజరైనారు.

కొత్తమంత్రి శ్రీ తోటరామస్వామికి సహకార శాఖను అప్పగించారు.

శ్రీ తోట రామస్వామి 1906 సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లాలోని ఒగ్గు కుగ్రామంలో జన్మించారు. కొంతకాలంపాటు పిఠాపురంలో విద్యాభ్యాసంచేసి ఆ పెనుక 1929లో మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి నుండి పట్టభద్రులైనారు.

ఈ శతాబ్దం ఐదవ దశాబ్ది ప్రారంభకాలంలో ఆయనస్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. రాష్ట్ర చేరుకు ఉత్పత్తిదారుల కమిటీకి 1940నుండి పదిహేను సంవత్సరాల కాలం ఆయన అధ్యక్షస్థానం వహించారు. ఆయన భారతీయ చేరుకు కమిటీకి 1952-54 సంవత్సరాలలో అధ్యక్షుడుగా ఉన్నారు ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివు కౌన్సిల్‌కు 1968 వ సంవత్సరం మార్చి నెలలో ఆయన సభ్యుడుగా ఎన్నికైనారు.

1959 వ సంవత్సరం నుండి నేటి వరకు తూర్పు గోదావరిజిల్లాపరిషత్తుకు అధ్యక్షస్థానం వహించిన శ్రీ తోట రామస్వామి నేడు మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన తరువాత జిల్లా పరిషత్తు అధ్యక్షస్థానానికి రాజీనామాచేశారు.

దీర్ఘకాల వివాదంలో మలేసియాకు సైద్ధాంతిక విజయం

కౌలాలంపూర్, మే 24

దీర్ఘకాలం నుండి ఇండొనీషియా, మలేసియాల మధ్యన కొనసాగుతున్న వివాదంపై మలేసియా దృక్పథం పొందిన విజయానికి మొన్న రాత్రి మలేసియా పార్లమెంటును హర్షధ్వానాల మధ్య నిరవధికంగా యిదా వేశారు.

రాజు పార్లమెంటులో ప్రసంగించిన తరువాత ప్రధాని తుంకు అబ్దుల్ రహిమాన్ మూడురోజుల చర్చను ముగిస్తూ ప్రెసిడెంటు సుకర్ణో నాయకత్వం క్రింద శిఖరాగ్ర సమావేశం జరుపాలని ఫిలిప్పైన్సులేసిన ప్రతిపాదనను పురస్కరించుకొని మలేసియా విధించిన షరతు నిబంధనలను ఇండొనీషియా ఆమోదించిందని ప్రకటించారు.

జకార్తా నుండి ఇప్పుడే ఇక్కడికి వచ్చిన ఫిలిప్పైన్సు ప్రత్యేక రాయబారి సాల్వాడార్. పి. లోపెజ్‌తో శ్రీతుంకు 45 నిమిషాలు సంభాషించినప్పుడు, ప్రెసిడెంటు సుకర్ణోకు శిఖరాగ్ర సమావేశాన్ని పురస్కరించుకొనిన మలేసియా సంబంధాలను తెలియజరచినట్లు ప్రత్యేక రాయబారి పేర్కొన్నారు.

ఈనూతన పరిణామం పట్ల తుంకు సంతృప్తిని ప్రకటిస్తూ "దేశాల్లో వచ్చే రెండులోజులవరకు యుద్ధం జరగపోవచ్చునని తెలుస్తుంది. భగవదేచ్ఛ ఉంటే రెండురోజులు లేక రెండువారాలు లేక రెండు సంవత్సరాలపాటు శాంతి నెలకొనవచ్చు"నని కూడా అన్నారు. మూడురాజ్యాల శిఖరాగ్ర సమావేశం టోకియోలో జూన్ మాసారంభంలో జరుగుతుందని ఆయన మాచించారు.

మలేసియా భూభాగంనుండి తమ సాయుధ సైనిక దళాలన్నిటిని ఇండొనీషియా ఉపసంహరిస్తేనేగాని ప్రభుత్వాధికారుల సమావేశం జరగటానికి వీలుకలుగదని ఆయన స్పష్టీకరించారు.

సైనిక దళాల ఉపసంహారణకు ప్రెసిడెంటు సుకర్ణో అంగీకరించినట్టుగా వేటి ప్రకటనపై ఆధారపడి తాము నిర్ణయం చేస్తున్నారు, రెండురోజులక్రితమే మలేసియా విధ్వంసానికి జనవరి 1వ తేదీని అంతిమ గడువుగా ఆయన నిర్ణయించారు.

భారతదేశంపై సశస్త్రమైన కమ్యూనిస్టు దురాక్రమణను ప్రతిగటించిన మొదటి నాయకుడు తానుకావటంవల్ల, కమ్యూనిస్టులు తనవల్లఅగ్రహంకలిగి ఉన్నారని తుంకు పార్లమెంటుకు చెప్పారు.

ప్రెసిడెంటు సుకర్ణోతో గాని లేక ఇండొనీషియా ప్రజలతోగాని తనకు ఎట్టి వైరంలేదని ఆయన చెప్పారు.

ఇక మీదట జరిగే శిఖరాగ్ర సమావేశాలకు, సభా సార్వాభౌమత్వం మండి ఇండొనీషియా గిరిజ్లాను ఉపసంహరించే సందర్భంలో పరిశీలనకర్తగా థాయిలెండ్ పాల్గొనాలని తాను అభ్యర్థించినట్టు తుంకు చెల్లడించారు, పరిశీలనకర్త సమావేశాలకు హాజరుకాని పక్షంలో శిఖరాగ్ర చర్చలు జరపటం సంభవంకాదని ఆయన చెప్పారు,

పోటీ కమ్యూనిస్టు పార్టీ నగరశాఖ ఏర్పాటు

హైదరాబాద్, మే 24

భారత కమ్యూనిస్టుపార్టీ హైదరాబాద్‌నగర్ కమిటీ శ్రీ ఎస్. పాండు మూర్తి కార్యదర్శిగా పునర్నిర్మించబడినది. ఈనెల 22వ తేదీనాడు జరిగిన పార్టీ సర్వసభ్యసమావేశంలో ఈకొత్త కమిటీ ఎన్నికైనది. కార్యదర్శి కాక కమిటీలో మరి 10 మంది సభ్యులుగా ఉన్నారు.

రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాలలో ప్రస్తుతం సంస్థను ఎదుర్కొంటున్న సమస్యలపై సభ్యులు ఒక నివేదికను విన్నారు ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య మాట్లాడుతూ పార్టీలోని డాంగేవర్గం వర్గ సహయోగసిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్న ఈతరుణంలో మార్క్సిజంమూలసూత్రాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా కలదని అన్నారు.

నగరంలో మహాసభ జరిగేవరకు నగరకమిటీగా ఈ క్రిందివారు వ్యవహరిస్తారు. శ్రీ సాంబమూర్తి కార్యదర్శి, శ్రీ యిటు లు టి. పి. కృష్ణన్ నాయర్, శ్రీ సి రామన్ నాయర్ కె. శ్రీనివాసరావు వి. సోమలింగం కె. నరసింగరావు ఎమ్. కె స్వామి వై. మల్లేశం సి కృష్ణ బలరాజ్ పార్టీకి మిగ్ ప్రాంతం నుండి ఒక సభ్యుని చేర్చుకుంటారు.

జాతీయ కౌన్సిల్‌కు చెందిన 32 మంది సభ్యుల ప్రకటనను బలపరుస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు.

వరంగల్ వైద్యకళాశాలకు పదిలక్షలు మంజూరు

హైదరాబాద్, మే 24

వరంగల్ కాకతీయ వైద్య కళాశాలకు భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేకరులకు తెలియజేశారు,

ఈ కళాశాల అవసరాలు తీర్చడానికి వరంగల్‌లోని మహాత్మాగాంధీ ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు తీసుకొంటున్నట్లు ముఖ్యమంత్రి చెల్లడించారు.

గయానాకు బ్రిటిష్ దళాల తరలింపు

నాలి నెహోమ్‌గ్లండ్ (దక్షిణ ప్రాంతం) మే 24

కల్లోలిత ప్రాంతమైన బ్రిటిష్ గయానాకు బ్రిటిషు దళాల తరలింపు గత రాత్రి ప్రారంభమైంది. 110 మంది అధికారులు, సైనికులతో కూడిన మొదటి జట్టు గత రాత్రి ఇక్కడినుండి బ్రమానాలలో బ్రిటిష్ గయానాకు బయలుదేరింది.

పి.ఎస్.పి.తో బేషరతుగా ఏకీకరణకు సోషలిస్టు పార్టీ కార్యవర్గ తీర్మానం

'ఎత్తైన ప్రదేశాలలో మద్యమాంసాలు అవశ్యకం కావు'

మద్రాసు, మే 28

దాలా ఎత్తైన ప్రదేశాలలో ఉంటున్న జవాన్లకు మద్యం అత్యావశ్యకమేమీ కాదని 'డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజియాలజీ' పరిశోధనలవల్ల వెల్లడైనది. మద్యం మాదిరిగానే మాంసంకూడా తప్పని సరేమీ కాదు.

ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ లెఫ్టినెంట్ జనరల్ బి. ఎం. రావు డైరెక్ట్రస్ ఆఫ్ ఇండియా విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పైవిషయం చెప్పారు.

మామూలు వాడకరకంకంటె ఉప్పు ఎక్కువగా వాడితే ఎండదెబ్బ తగలదన్న అభిప్రాయం యథార్థం కాదని, పరిశోధనవల్ల వెల్లడైనట్టు ఆయన చెప్పారు.

అత్యుష్ణ ప్రాంతాలలో ఉంటున్న సైనికులకు పూర్వం ఉప్పు కోటా ఎక్కువ ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పద్ధతిని నిలిపివేశారు.

వదిహేనువేల అడుగుల కంటె ఎత్తైన ప్రాంతాలలో ఉంటుండేవారి సామర్థ్యం మాటికి 40 వంతులు తగ్గుతుందనీ. ఇలా సామర్థ్యం తగ్గకుండా చేయడానికిగాను కొన్ని పద్ధతులు రూపొందిస్తున్నట్టు లెఫ్టినెంట్ జనరల్ రావు వెల్లడించారు.

వియత్నాం యుద్ధం వ్యాప్తిజెందే ప్రమాదం

డీన్‌రస్క్ హెచ్చరిక

వాషింగ్టన్, మే 28

దక్షిణవియత్నాంపై కమ్యూనిస్టులు దురాక్రమణను ఆపకపోతే వియత్నాం యుద్ధం విస్తృతం కాగలదని విదేశాంగ కార్యదర్శి డీన్‌రస్క్ నిన్నటిరోజున హెచ్చరిక చేశారు.

దక్షిణ వియత్నాంపైన పొరుగున ఉన్న కమ్యూనిస్టులు దురాక్రమణను ఆపకపోతే యుద్ధం విస్తృతం కాగలదని విదేశాంగ కార్యదర్శి డీన్‌రస్క్ నిన్నటిరోజున హెచ్చరిక చేశారు.

ఇక్కడ 'అమెరికన్ వ్యాయశాస్త్ర కళాశాల'లో శ్రీ రస్క్ ఉపన్యసిస్తూ "కమ్యూనిస్టులు దక్షిణ వియత్నాంపై జరిపిన దురాక్రమణవల్ల, గెరిల్లాచర్యలలోను, నేషనల్ ఫ్రంటీర్స్ నుండి ఆయుధములను, సైనికులను అక్రమంగా చేరవేయటంలోను, హింసాపూరితమైన దురాక్రమణ విధానం ఎంతవరకు విజయవంతం కాగలదనే సమస్య ఉత్పన్నమైంది" ఈచర్యలు ఒప్పందాల ఉల్లంఘనకంటె ప్రమాదకరమైనవి ఇవి రోషోత్పాదకాలని ఆయన పేర్కొన్నారు.

అనేక క్లిష్టతర సమస్యలకు ఆస్థానమైన లావోస్‌ను కమ్యూనిస్టులు ఆక్రమించటం లావోస్ ఎంతమాత్రం సహించదు, ఇది ఆగ్నేయఆసియాకు కూడా ఆమోదయోగ్యమైందికాదు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"దక్షిణ వియత్నాంపైన దురాక్రమణను జరుపటానికి లావోస్‌ను రంగస్థలంగా వినియోగించుకోకూడదు అంటేగాక లావోస్ ప్రజలకు స్వాతంత్ర్యం పొందటానికి, ప్రశాంత జీవితం గడుపటానికి హక్కు గలిగియున్నారు. ఈ రెండుహక్కులు వారికి వాగ్దానం చేశారు."

వియత్నాం సమస్యకు గల వివిధ పరిష్కార మార్గములను గురించి శ్రీ రస్క్ ప్రస్తావిస్తూ "కమ్యూనిస్టులు దురాక్రమణ విధానాన్ని కొనసాగిస్తే దీనిఫలితంగా యుద్ధం వ్యాప్తి జెందగలదు"

మునిసిపల్ ఎన్నికలలో పేపర్ వోటింగ్ పద్ధతికి ఆక్షేపణ

హైదరాబాద్ మే 28 (ఎ.ఎన్.ఎస్)

పాత నమూనాకు చెందిన బ్యాలట్ పత్రాల పద్ధతిపై నగరకార్పొరేషన్‌కు ఎన్నికలు జరిపిండం వాంఛనీయం కాదన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ పాపులు దుకాణాల ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. వాసుదేవ్ ఒక ప్రకటన చేసారు మార్కింగ్ పద్ధతి దేశమంతటా, ఈ రాష్ట్రంలో కూడ అమలు పున్నట్టు అయన పేర్కొన్నారు ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్ పాతపోటింగువద్ధతి అమలుకు ఎందుకు తలపడుతున్నారో అర్థంకావడం లేదన్నారాయన సోషలిస్టు పార్టీ పౌరహక్కుల సంఘం తదితరులు కూడ పాత వోటింగ్ పద్ధతిపై ఎన్నికల జరిపే విషయాన్ని ఆక్షేపించినట్టు తెలుస్తున్నది.

ఈదర వెంకటరావు స్మృతికి కళాక్షేత్రం సంతాపం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, మే 28

వై.ఎం హెచ్.ఎ ట్రస్ట్‌బోర్డు మాజీ అధ్యక్షుడు, వెంకటరామాలండ్ కంపెనీ, వ్యవస్థాపకుడువన శ్రీ ఈదర వెంకటరావు ఆకస్మికమరణానికి సంతాపం ప్రకటించటానికి స్థానిక కళాక్షేత్రం వారి యాజమాన్యం క్రింద ఈ నెల 20 వ తేదీ సాయంత్రం శ్రీ వల్లూరు జగన్నాథరావు అధ్యక్షతన క్రింద సంతాపసభ జరిగింది. ఈ సందర్భంలో శ్రీ లింగమల్లు శ్రీరాం ప్రసాద్ మాట్లాడుతూ వెంకటరావు పెక్కు దానాలు చేశారని ఆయన చెప్పారు.

శ్రీ యు టు లు సామ వేదం జానకి రామశర్మ, పోరిరామశర్మ, బంధా కవక లింగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగిస్తూ శ్రీ వెంకటరావు గుణగణాలను శ్లాఘించారు.

కళాక్షేత్రం కార్యదర్శి శ్రీ మజ్జి రామారావు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.

విజయవాడ కృష్ణలంకలో అగ్ని ప్రమాదం

రు. 50 వేల ఆస్తినష్టం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, మే 23

కృష్ణలంక ప్రాంతంలో నిన్న సంభవించిన అగ్నిప్రమాదంలో 70 ఇళ్ళు దగ్ధమైపోయాయి. సుమారు 150 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు మంటలను అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక దళంవారు సుమారు ఐదు గంటల సేపు కృషి చేశారు. సుమారు 50 వేల రూపాయల ఆస్తినష్టమైంది మున్సిపల్ రెవిన్యూ అధికారులు నిరాశ్రయులైన వారికి ఆహార వసతులను కల్పించటానికి కృషి చేస్తున్నారు.

ఉస్మానియా వి.వి.వి.ఎస్.సి. పి.హెచ్.డి. పరీక్ష

ఫలితాలు

(HYDERABAD, May 22.

The following are the results of Bachelor of Veterinary Science and Animal Husbandry (B.V.Sc. & A.H.) I, II, III & IV Examinations of the Osmania University, held in March, 1964:

B.V.Sc. & A.H. I Exam. (I.C.A.R.)

The following have passed the Examination: 4 8 9 10 13 14 15 17 23 33 40 41 44 45 51 52 54.

The following have completed the Examination: 67 & 68.

The following candidates who have failed in one subject only as mentioned against their Roll Nos. are Provisionally Promoted to the next higher class, but will not be allowed to appear for the higher Examination unless they Pass in the subject in which they have now failed: 2 (Agri. Economics & Statistics), 6 (Physiology), 21 (Anatomy), 22 (Animal Management & Hygiene), 27 (Anatomy), 28 (Anatomy), 31 (Anatomy), 32 (Anatomy), 34 (Animal Management & Hygiene), 35 (Agri. Economics & Statistics)

B.V.Sc. & A. H. II (I.C.A.R.)

The following have passed the examination: 75 76 78 79 80 81 82 83 84 85 86 87 88 89 95 97 98.

The following have completed the examination: 104 105 106 108 109.

The following candidates who have failed in one subject only as mentioned against their Roll Nos. are Provistonally Promoted to the next higher class, but will not be allowed to appear for the higher Examination unless they Pass in the subject in which they have now failed: 77 (Pathology), 90 (Pharmacology & Materjamedica), 97 (Anatomy), 92 (Pathology).

B.V.Sc. & A.H. III (I.C.A.R.)

The following have passed the examination: 111 114 115 116 118 119 120 123 125 129.

The following have passed in the subject (s) mentioned against their Roll Nos:

110 (I, II & VII), 112 (I, II, V & VI), 113 (I, II, III & V), 117 (II, VI & VII), 121 (II, IV & V), 122 (V), 124 (II, III, IV, VI & VII), 126 (I, II, III, IV V & VI) 127 (I & IV), 128 (II, III, IV, V, VI), 130 (I, II, IV, V, VI, VII), 131 (IV & VI), 133 (V & VI), 134 (I, II, IV & VII), 135 (I, II, IV, V, VI, VII), 136 (I, II & VII), 137 (I, II, IV, VI & VII), 139 (VI).

DETAILS OF THE SUBJECTS: I — Pathology, II — Bacteriology, III — Parasitology, IV — Animal Nutrition, V — Dairy Science, VI — Medicine, Clinical, VII — Surgery, General.

B.V.Sc. & A.H. III (Old) Exam.

The following have passed the examination: 142 143 144 & 153.

The following have completed the examination: 148 149 150 151 152.

The following have passed in the subject (s) mentioned against their Roll Nos.

140 (I & II), 145 (I & II), 146 (II), 147 (III).

DETAILS OF THE SUBJECTS: I — Animal Husbandry, II — Materia Medica & Pharmacology, III — Pathology, Bacteriology & Immunology.

B.V.Sc. & A. H. IV (Old)

The following have passed in Second Division: 154 155 156 157 158 160 161 162 164 165 166 168 169 173 174 176 178 189 194 195 196 199 201 205 209 218 219 220 221 222 223 224.

The following have passed in subject (s) mentioned against their Roll Nos.

159 (II & III), 163 (II & III), 167 (II), 171 (II & III), 172 (II & III), 175 (II & III), 177 (I & II), 182 (II), 183 (II), 184 (II & III), 185 (II & III), 186 (III), 187 (II & III), 188 (II & III), 190 (II), 191 (II & III), 192 (II), 197 (II), 198 (II & III), 200 (II), 202 (III), 203 (III), 204 (III), 206 (II & III), 207 (II & III), 208 (III), 210 (II & III), 211 (II), 213 (III), 215 (II), 216 (III) 217 (III), 225 (II).

DETAILS OF SUBJECTS: I — Animal Husbandry, II — Medicine & Meat Inspection, III — Surgery.

బి.ఇ.డి. ఫలితం

1964 మే 6వ తేదీనాడు ప్రకటితమైన బి.ఇడి. పరీక్షాలలో అప్పుడు నిలిపి వేయబడిన 870రోల్ నంబర్ కల అభ్యర్థి ఫలితం ఈ విధంగా ఉన్నది: థియరీ మూడవశ్రేణి, ప్రాక్టికల్ రెండవశ్రేణి.

జంటనగరాలలో మొహరం పండుగ

హైదరాబాద్, మే 23

జంటనగరాలలోని అనేక వేల మంది మహమ్మదీయులు మొహరం పండగ రోజును నేడు సంప్రదాయనిష్ఠగా జరుపుకున్నారు. గత పది రోజులలోను అనేక సమావేశాలు జరిగాయి. మతాధికారులు ప్రసంగించారు. నిన్న రాత్రి నేడు కూడా నగరంలోని అనేక ప్రదేశాలలో పీర్ల ఊరేగింపులు జరిగాయి.

నేడు జరిగిన "బిబికాఅలమ్" (పీర్ల ఊరేగింపు)లో వివిధ మతాలకు చెందిన 3 లక్షల మంది పాల్గొన్నారు. నగర మున్సిపల్ కార్పొరేషన్ భవనాల నుండి గవర్నరు శ్రీ ఖాన్‌పిళ్లే యీ ఊరేగింపును తిలకించారు. నిజాం, గవర్నరు కూడా యీ ఊరేగింపుకు నగరు బహుమతులను ఇచ్చారు.

చిక్కడపల్లి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

హైదరాబాద్, మే 23

శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు యీ నెల 25వ తేదీనుండి వచ్చే నెల 2వ తేదీ వరకు చిక్కడపల్లిలో జరుగుతాయి. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం 31వ తేదీ సాయంత్రం 6గంటలకు రథోత్సవం జరుగుతాయి. భక్తులందరూ యీ ఉత్సవాలలో పాల్గొని శ్రీ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా, దేవస్థానం పాలకవర్గం విజ్ఞప్తి చేస్తోంది.

నాగా విద్రోహుల దాడిలో ఇద్దరి మరణం

ఇంఫాల్, మే 28

మణిపూర్‌లోని ఉఖ్రుల్ సబ్‌డివిజన్‌లో మే 18వ తేదీనాడు నాగా విద్రోహులతో జరిగిన ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు ఒకరు సైనికులు, మరొకరు పోర్టరు-మరణించారు.

గత ఏడురోజులలో నాగా విద్రోహులు నలుగురు భద్రతాధికారులను హతమార్చారు.

గత 9 నెలలలో మణిపూర్ ప్రాంతంలో భద్రతా దళాలు 60 మంది నాగా విద్రోహులను హతమార్చాయి.

రాజేంద్రార్ కర్తా రానికి రష్యా సన్మానం

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 28

వాయువ్య ఆసియాలో మిక్కిలి పెద్దదైన నట్టి యా వ త్వ ప్రపంచంలోను మిక్కిలి భారీదైనట్టి రాణి పూర్ (హరిద్వార్) లోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారానికి, సోవియటు యూనియన్ సహకారాలు, సాంకేతిక సహాయం అందజేయటానికి, దాదాపు రు 28-కోట్లు విలువగల ఒప్పందంపైన నిన్నటిరోజున ఇక్కడ సంతకాలు జరిగినాయి.

భారత ప్రభుత్వయాజమాన్యంక్రింద నిర్వహించబడుతున్న హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్ కంపెనీతరపునతన సంస్థ చైర్మన్ శ్రీ కె.వి. మాథుర్, మాస్కో సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. ఎల్. పి బినిమే ఒప్పందంపైన సంతకాలు చేశారు.

ఈ సందర్భంలో శ్రీ మాథుర్ ప్రసంగిస్తూ, భారతదేశంలో భారీవిద్యుత్పరికరాల ఉత్పత్తిలో ఈఒప్పందం మిక్కిలి ప్రధానమైందనిచెప్పారు. భారతదేశపు ఆర్థికాభివృద్ధికై జరుగుతున్న కృషికి సోవియెటు ప్రభుత్వం, ఆదేశ ప్రజలు అందజేస్తున్న సహాయానికి ఆయన కృతజ్ఞతను వెలిబుచ్చారు.

వ్యవసాయాభివృద్ధికై భారతదేశంలో జరుగుతున్న కృషి విజయవంతంకావాలని సోవియెటు రాయబారి శ్రీ ఐ. ఎ. బెనిడిక్టోవ్ ఆశాభావం వెలిబుచ్చుతూ, భారత రష్యాదేశాలమధ్యన ఇటువంటి ఒప్పందాలు అనేకంగా జరగాలని కోరారు.

ఉభయదేశాలమధ్యన సుహృద్భావ, ఆర్థికసహకార సంబంధాలు, ప్రతీయేటా దృఢతరమౌతున్నందుకు ఆయన సంతృప్తిని ప్రకటించారు.

ఈ ఒప్పందంపైన సంతకాలు జరిగే సందర్భంలో ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగు శాఖల ఉపమంత్రి శ్రీ పి. సి. సేతి, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకూడా హాజరైనారు.

భారతీయ ఆర్థిక విభాగంలో రాణిపూర్ లోని భారీవిద్యుత్పరికరాలకర్మాగారం మిక్కిలి ప్రాధాన్యత వహిస్తూంది.

విద్యుచ్ఛక్తి సరఫరా అధికంగా లభించటం ద్వారా దీనివల్ల సత్వరంగా పారిశ్రామికాభివృద్ధి కలుగుతుంది. అంతేగాక భారతీయ ఆర్థిక విభాగం పునరుద్ధరించబడింది. ఈకర్మాగారంలో ఉత్పత్తిస్థాయి సమగ్రత పొందినపుడు 2.7 మిలియను కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా అౌతుంది.

డాక్టర్ బాలిగా

(1వ పేజీ తరువాయి)

పుష్పగుచ్ఛాలను సమర్పించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

వైద్య, సాంఘిక రంగాలలో గణనీయమైన సేవచేసిన మహనీయుడని ఆయనకు శ్రీకృష్ణమీనన్, పృథ్వీరాజ్ కపూర్ ప్రభృతులు జోహార్లు సమర్పించారు.

డాక్టర్ బాలిగా గొప్పషిఫిజీయను సర్జను కష్టాల్లో, బాధలలోవున్న ప్రజలను ఆదుకోవడానికి ఆయనఎల్లప్పుడూ ప్రయత్నిస్తూ వుండేవారు. ఆయన అత్యంత కార్యదీక్షాపరుడు. ఆయన మనదేశానికే కాకుండా మొత్తం ప్రపంచానికే ఆదర్శవ్యక్తి. డాక్టర్ బాలిగా మరణమూలంగా ఏర్పడిన వెలితితీరేదికాదు. అని శ్రీ వి. కె. కృష్ణమీనన్ తమ వేదనను వ్యక్తపరిచారు.

శ్రీ పృథ్వీరాజ్ కపూర్ ప్రసంగిస్తూ డాక్టర్ బాలిగా అజాతశత్రువని అందరికీ మిత్రుడనీ, ముఖ్యంగా పేదలకు అత్యంత ప్రీతిపాత్రుడనీ ఆయన మృతి దేశానికి తీరనిలోటని అన్నారు

ధరల పెరుగుదలలో దళారుల బాధ్యతలేదు

వాణిజ్య మండలుల సమాఖ్య వాదన

న్యూఢిల్లీ, మే 23

ధరల పెరుగుదలకు దళారులకారణమనడం పొరపాటు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఇందుకు కారణమని భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య నేడొక పత్రికా ప్రకటన చేసింది దేశంలో ధరలపెరుగుదలస్థితి ఆందోళన కరంగా తయారైనదని ఉత్పత్తులను అధికంచేయడంకష్టతరంగా పరిణమిస్తున్నదని కూడా ఆప్రకటనలో వున్నది.

మూగ, చెవిటివారి జాతీయ క్రీడలు ఆగస్టుకు వాయిదా

న్యూఢిల్లీ, మే 28

చెవిటి మూగవారి ప్రథమజాతీయ క్రీడలు మద్రాసులో జూన్ నెలలో జరగవలసి ఉన్నాయి ఈక్రీడలను ఆగస్టునెలకు వాయిదా వేశారు. మద్రాసు, ఢిల్లీ, ఆంధ్ర, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్ రాష్ట్రాల నుండి వచ్చే బట్టులు ఈక్రీడలలో పాల్గొంటాయి.

ఈక్రీడలను ఏర్పాటుచేస్తున్న అఖిల భారత మూగ, చెవిటివారి సంఘంప్రతినిధి మద్రాసులో జరిగే అటలపోటీలకు సీలోన్, ఇరాన్ దేశాలనుండి జట్టులను కూడా ఆహ్వానించినట్టు చెప్పారు.

జాతీయ క్రీడలలో పాల్గొనిన జట్టులలోనుండి భారతీయజట్టునుర్తయిస్తారని ఆయన తెలిపారు. వచ్చేసంవత్సరం నత్తి చెవిటివారికి వాషింగ్టన్‌లో జరిగే అంతర్జాతీయ క్రీడలలో భారతీయజట్టు పాల్గొంటుంది

భారత ప్రతినిధివర్గం బీరుట్ నుండి కైరోకు పయన

బీరుట్, మే 28

పార్లమెంటు సభ్యుడు శ్రీ సాదిక్ అలీ నాయకత్వం వహించిన, నలుగురు సభ్యుల భారత సోహార్ద ప్రతినిధివర్గం. నేటి ఉదయం బీరుట్ నుండి కైరోకు బయలుదేరి వెళ్ళింది

ఈ ప్రతినిధివర్గం సైప్రస్ నుండి సోమవారంనాడు ఇక్కడకు వచ్చింది లెబనాన్ ప్రభుత్వ నాయకులతో వారు చర్చలు జరిపారు.

ఘట్టో ఆరోపణలపై భూటాన్ అధికారి లెన్‌డుప్ ఖండన

థింపూ, మే 28

భారతదేశం భూటాన్ వంటి చిన్న పొరుగు రాజ్యాలకు వ్యతిరేకించే ఉద్దేశంతో దురాక్రమణ విధానాన్ని అనుసరిస్తున్నదని పాకిస్తాన్ చేసిన ఆరోపణను భూటాన్ అభివృద్ధి వ్యవహారాల ప్రధాన కార్యదర్శి శ్రీ లెన్‌డుప్ డోర్జీ ఖండించారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో ఈ ఆరోపణ చేశారని ఆకాశవాణి పేర్కొనగా "మా సార్వభౌమత్వాన్ని పరిరక్షిస్తున్నందుకు, దు. 17 కోట్ల 50 లక్షల విలువకల సాంకేతిక సహాయం అందజేస్తున్నందుకు కొలంబో ప్రణాళికలో భూటాన్ సభ్యత్వాన్ని సిఫార్సు చేసినందుకు భూటాన్ ఎల్లప్పుడూ కృతజ్ఞత కలిగివుంటుంది" అని ఆయన ప్రకటించారు ఇవన్నీ భారత భూటాన్ల మధ్యగల సత్సంబంధాలను సూచిస్తున్నాయని కూడా శ్రీ డోర్జీ అన్నారు

నిన్నఇక్కడ జరిగినవిలేఖరులగోష్ఠిలో భూటాన్‌లో ప్రస్తుతపరిస్థితులు గురించి కూడా ఆయన ప్రస్తావించారు భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మిదోర్జీ హత్యానంతరం మూడు నాలుగు రోజులు దేశంలో కొంత ఉద్రిక్తవాతావరణం ఏర్పడినప్పటికీ. ఈ కుట్ర వెనుక ఎవరు వున్నది వారి శక్తి ఎంతటిది అన్న విషయాలు వెల్లడవగానే, సాధారణ పరిస్థితి నెలకొన్నట్లు శ్రీ డోర్జీ తెలియ జేశారు.

ఈ హత్య దృష్ట్యా ఒక సుశిక్షితమైన చిన్న సైనిక బలాన్నిపునర్ నిర్మించే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా సైనికులకు శిక్షణ యివ్వడం అప్పుడే ప్రారంభమైందనీ, గస్తీ కార్యకలాపాలు సాగించడానికి ఉత్తర సరిహద్దుల వద్ద తగినంత మంది సైనికులను పంచుతారనీ, భూటాన్ మధ్యప్రాంతాలలో కూడా కొందరిని వుంచుతారనీ పోలీసు విభాగం నిర్వహించే నిమిత్తం కొత్త పోలీసు దళాన్ని కూడా ఏర్పాటు చేస్తారని శ్రీ డోర్జీ వెల్లడించారు.

వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్‌ఛాన్సెలర్‌గా వామనరావు నియామకం

హైదరాబాద్, మే 23

విద్యాశాఖ డైరెక్టరుగా పనిచేసి ఇటీవల పదవీవిరమణ చేసిన డాక్టర్ వి. సి వామనరావును శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ గా నియమించారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఛాన్సలర్ హోదాలో గవర్నరు, శ్రీ వామనరావును వైస్-ఛాన్సలర్ గా నియమించారని నేటి సాయంత్రం రాజభవన్ నుండి వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ వామనరావుకు విశేషమైన పరిపాలనానుభవంఉంది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణానుండి వైస్ ఛాన్సలర్ గా నియమించబడిన వారిలో శ్రీ వామనరావు మొదటివారు

విద్యాశాఖలో ఆయన మొదట ఉపాధ్యాయుడుగా ప్రవేశించారు. ప్రధానోపాధ్యాయుడుగాను స్కూళ్ళు, డివిజనల్ ఇన్‌స్పెక్టర్‌గను, విద్యాశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌గను, సీనియర్ డిప్యూటీ డైరెక్టరుగను పనిచేసి, డాక్టర్ ఎస్. రామలాల్ పదవీ విరమణచేసిన అవతరం, విద్యాశాఖ డైరెక్టర్ అయ్యారు.

పరిస్థితులను సానుభూతితో అవగాహన చేసుకొని పరిపాలనను కొనసాగించే సూత్రంలో నమ్మకమున్నవారు డాక్టర్ వామనరావు. రాష్ట్రంలోను, బయట కూడా, అనే కవిద్యా మహాసభలో డాక్టర్ వామనరావు పాల్గొన్నారు.

నెహ్రూకు కంటోన్మెంట్ గుడిసెలవారి టెలిగ్రాం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మే 28

సికిందరాబాద్ కంటోన్మెంటులోని నేహియల్ లైన్స్‌కు పశ్చిమంగా గల గుడిసెలలో నివసించేవారికి, అక్రమంగా నిర్మించిన తమ గుడిసెలను ఈనెల 29వ తేదీ లోపుగా కుళ్ళగించవలసిందిగాను, అలా చేయనివలంలో 28వ తేదీన కంటోన్మెంట్ బోర్డు వాటిని కుళ్ళగించగలదని తెలియచేస్తూ కంటోన్మెంట్ అధికారులు నోటీసులు జారీచేశారు.

గుడిసెలను కూల్చివేయకుండా జోక్యంచేసుకోవలసిందిగా అభ్యర్థిస్తూ ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి, రక్షణ మంత్రిత్వశాఖ ఉపకార్యదర్శి మొదలైనవారికి, సికిందరాబాద్ లోని కంటోన్మెంట్ గుడిసెలసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజయ్య టెలిగ్రాములు పంపించారు

గుడిసెలలో నివసించేవారి ప్రస్తుతపు స్థితిని గూర్చి చర్చించటానికి ఇంటర్వ్యూయియవలసిందిగా బ్రిగేడియర్ స్టైయిర్‌కు కూడా శ్రీ అంజయ్యఒక లేఖ వ్రాశారు.

పెదపాడు బ్లాకులో 12 పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, మే 28

పెదపాడు సమితి అధ్యక్షుడు శ్రీ వి. దళరథరామయ్య నిన్నటి రోజున పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పెదపాడు బ్లాకులోని 12 పంచాయతీలలో పోటీలు లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పారు.

ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన గ్రామాలు. పినపడిమి, భోగాపురం. వట్లూరు, తూరు, గోగుంట, పుణుకొల్లు, ముప్పర్రు, వెంకటాపురం, ప్రత్తికొళ్ళంక, గుడివాడలంక, చాటపర్రు, పోణంగి.

బస్సు ప్రయాణంలో శిశువు జననం

బొంబాయి, మే 28

నిన్న ఉదయంవేళ బొంబాయి నగరంలో అంధేరి- కుర్లాలమధ్యన ప్రయాణంచేసే మునిసిపల్ బస్సులో ఒక స్త్రీ ప్రసవించింది.

ఈశిశువు తల్లి శ్రీమతి కుర్షీద్ ఇబ్రహీం. కాన్పునకై హాస్పిటల్‌కు వెడుతోంది. బస్సు కుర్లానుసమీపించేటప్పటికి ఆమెకు ప్రసవవేదన అధికమైంది. వెంటనే బస్సునుసమీపంలో ఉన్నప్రసూతి వైద్యశాలకు మరల్చారు.

బస్సు హాస్పిటల్‌కు చేరటానికి పూర్వమే ఆమె ఒక మగ శిశువును ప్రసవించింది. ఇది ఆమెకు 5వ కాన్పు.

మాతా శిశువులు హాస్పిటల్‌లో సురక్షితంగా ఉన్నారని హాస్పిటల్ అధికారులు తెలుపుతున్నారు.

విజ్ఞికి స్పోర్ట్సు కౌన్సిలు సభ్యత్వం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 28

పార్లమెంటు సభ్యుడు విజయనగరం మహారాజ్‌కుమార్‌ను అఖిల భారత స్పోర్ట్సు కౌన్సిలు సభ్యుడుగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నామినేట్ నిశారు.

ఇటీవల రాజకుమారి అమృత కౌల్ మరణంవల్ల ఖాళీఅయిన స్థానానికి మహారాజ్‌కుమార్ నియుక్తులైనారు.

గాంగ్‌టాక్, మే 21

భూటాన్ మాజీ క్వార్టర్ మాస్టర్ జనరల్ బచూపుగ్యాల్ మనుమలు ఇద్దరు ఇటీవల విషప్రయోగంవల్ల మరణించారు. వైద్యాధీనంలోని టిబెట్‌కు పారుగునగలపొరుగువద్ద వారికి విషం పెట్టారు.

విదేశీసహాయానికై కాంగ్రెస్ అభ్యర్థన

వియంటియన్ మే 28

మధ్య లావోస్‌లో కీలకప్రాంతమైన జార్ క్విమైదానం నుండి తమను తరిమివేసిన పాథెట్ లావో సైన్యం పురోగమనాన్ని అరికట్టడానికి తక్షణవిరోధ సహాయానికై తటస్థవర్గసేనల కమాండర్ జనరల్ కాంగ్‌లీ నేడు అభ్యర్థించారు

వెనీవా వొప్పందంపై సంతకాలు చేసిన 14 రాజ్యాలు వియత్ మిన్ పాథెట్ లావో దళాలదాడిని నిలిపివేయించాలని రేడియో ఇంటర్వ్యూలో కాంగ్‌లీ అన్నారు.

తుదకు పాథెట్ లావోవిరోధులైన కూడా దాడి జరపగలదని ఆయన హెచ్చరించారు. వారిని ఇప్పుడే ఆపివేయనట్టయితేవారు ఇతరదేశాలపై కూడా దాడి జరిపవచ్చు.

తటస్థవర్గాల వారు ఐక్యంకావాలని, "మితవాదులతోసహా మనను బలవరచే ఇతర సేనలన్నిటినీ సహకారాన్ని స్వీకరించాలని" కోరుతూ ఆయన సైనికంగా విజయం సాధించినట్టయితే తర్వాత రాజకీయాలగురించి మాట్లాడుకోవచ్చునన్నారు.

తిటస్థ వర్గాలవారు కోల్పోయిన స్థావరాలను మళ్ళీ సంపాదించుకోవచ్చునని ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా పాథెట్ దళాలు కొత్తగా వశపరచుకున్న కేంద్రాలలో తమ బలాన్ని కేంద్రీకరించుకుంటున్నారు.

పాథెట్ లావో నుండి సావన్నఫామాను శాంతిప్రతిపాద నేదీరాలేదని ప్రధానిప్రతినిధి ఒకరు అన్నారు.

పాథెట్ లావో కేంద్రాలపై అమెరికావిమానాలదాడి

సోఫనవాంగ్ ఆరోపణ

పారిస్, మే 28

పాథెట్ లావోస్థావరాలపై "అమెరికా, వారి అనుచరుల" విమానాలు బాంబులు విసరుతున్నాయని సోఫనవాంగ్ ఆరోపించినట్టు నవజైవార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

అమెరికా విమానాలు నిన్నకూడా జార్స్ మైదానంలో విహరించాయనీ, జెనీవా ఒప్పందానికి ఇది విరుద్ధమనీ పాథెట్ లావో రేడియోప్రకటించింది. ఈ విమాన విహారాలు "కవ్వింపు చర్య"లని అభివర్ణించింది.

క్యూబాసాయుధ బలాం ఆధ్రమష్టత

హవానా, మే 28

క్యూబా సాయుధ బలాలు "సర్వసన్నద్ధతలో" ఉండవలసినంగా ఆదేశించినట్టు రక్షణమంత్రి ఎవ్ప్రహాని అయిన రావుల్ కాస్ట్రో నిన్నరాత్రి రాంటియాగోడి క్యూబాలో వెల్లడించారు.

కాస్ట్రో వ్యక్తిగత క్యూబాకు రెండ్లా దళం ఒకటి గత బుధవారం వాడుబహియా లేవులోని సోవియట్ అణుఖండాంతరక్షామి స్థావరంపై దాడిజరిపినట్టు ప్రచారంలోవున్న క్యూబా జర్నలిస్టుల సంమం నిన్న మెక్సికోలో ప్రకటించినది. ఈదాడిలో కనీసం ఐదుగురు సోవియట్ సైనిక సిబ్బంది మరణించి ఉంటారని అనుమానం వేస్తున్నది.

భారత పత్రికల వార్తపై బ్రిటన్ ఖండన

లండన్, మే 28

కాశ్మీర్ సైనిక ప్రదేశాల మండలిలో ఇటీవల జరిగిన అనధికార సమావేశాలలో బ్రిటిష్ ప్రతినిధి భారత వ్యతిరేక వ్యవహారాలు చేశాడని కొన్ని భారతీయ పత్రికలలో వచ్చినవార్తలేవలం అభూతకల్పనేనని బ్రిటిష్ ప్రభుత్వం నేడు ఖండించినది.

జూపిటర్

రోలింగ్ షట్టర్లు

ఇంజనీరింగ్ పనులు

1-7-378, బాలాజీ, హైదరాబాద్.

ఫ్యాక్టరీ 5-28 నవజీవనగర్

మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్

ఉస్మానియా వైద్యకళాశాల

రెసిడెన్సీ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్.

ప్రకటన

1964-65 సంవత్సరంలో, ఇంటిగ్రేటెడ్ ఎ

రష్యా మంత్రితో కబీర్ చర్చలు

మాస్కో మే 23

పెట్రోలియం పరిశ్రమ విషయంలో రష్యా సహకారాన్ని గురించి కేంద్ర మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ రష్యా వాణిజ్య మంత్రి అలెగ్జాండర్ నిడో సెంకోతో చర్చలు జరిపారు.

కావలెను

ఘటకేశ్వర్ లోని ఒక ఫ్యాక్టరీలో పనిచేయడానికి టర్నర్లు, ఫిట్టర్లు వ్యాలిఫికేషన్, వయస్సు, అనుభవము తెలుపుతూ బాక్స్ నంబర్ ఎ బి 37 కు దరఖాస్తులు పంపవలెను.

ఫతిమా కాన్వెంట్

స్కూలు, తణుకు

హైస్కూలు, ఇంగ్లీషులోగాను, తెలుగులోను బోధనతో బాలబాలికలకు వసతి గృహసౌకర్యములతో జూన్ 5వ తేదీన తిరిగి ప్రారంభించబడును. ప్రాస్పెక్టసుకు రూ1 ప్రిన్సిపాలుకు పంపవలెను.

ఇంగ్లీషులో బాగా బోధించగల ఉపాధ్యాయినులు: ఒక లెక్కలటీచరు ఒక తెలుగు కంహిందీపండిట్ కావలయును.

విద్యార్థులు, జీతం, ప్రిన్సిపాలుకు వ్రాయండి.

(AB No. 1246)

61 వ.....వారం! తాజ్ మహల్ లో

మల్లేపల్లి

ఆటల సమయాలు: 2, 6, 9-45

లవకుశ

ఈ మహోత్సవ పౌరాణిక చిత్రాన్ని చూడటానికిది ఆఖరి అవకాశం. ఈ థియేటర్ తర్వాత జంటనగరాలలో మరే థియేటరులో తిరిగి చూపించబడదు.

34 వారం!

జూలగాడావలిలా ఆడుకున్న గౌరమ్మ

బాబూమూవీస్

మాగమనసులు

బసంత్: సోదరాబాద్ అంజలి: సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 2-30, 6-15, 9-30

4వ సంయుక్త వారం!



35 మంది ప్రస్తుత సభ్యులకు టిక్కెట్లు

మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులపై సిటీ సివిక్ బోర్డు నిర్ణయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

నగర కాంగ్రెస్ సివిక్ బోర్డు నేడు అర్ధరాత్రిభరకూ సమావేశం జరిపి మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పక్షాన పోటీచేయవలసిన అభ్యర్థుల పట్టికకు తుదిరూపమిచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెస్ సివిక్ బోర్డు పరిశీలనానంతరం కాంగ్రెస్ అభ్యర్థుల పట్టికను ప్రకటిస్తారు.

ప్రస్తుత సభ్యులలో 35 మందికిపార్టీ టికెట్లు ఇవ్వాలని సిటీ సివిక్ బోర్డు నిర్ణయించినట్టు తెలుస్తున్నది. కొత్తఅభ్యర్థుల్ని నిర్ణయించడంలో వారివిద్యా యోగ్యతలు ప్రజాసంగంలో వారుచేసిన సేవను పరిగణించినట్టు కూడా తెలుస్తున్నది. వివిధ మైనారిటీలకు కూడా స్థానమిచ్చినట్టు తెలుస్తున్నది. మైనారిటీ వర్గంవారికి 22 స్థానాలు మహిళలకు 8స్థానాలు, భాషా మైనారిటీ వర్గాల వారికికూడా కొన్నిస్థానాలు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

విద్యాయోగ్యతలనుబట్టి కాంగ్రెస్ టిక్కెట్లుపొందిన వారిలో ప్రజారోగ్య శాఖ మాజీడైరెక్టర్ డాక్టర్ జి. సి యస్ నాయుడు, డాక్టర్ విఠల్ రావు శ్రీయుతులు సూర్య నారాయణ రెడ్డి, ఆర్. శంకర్ అడ్వొకేట్లు, శ్రీ జావీద్ ఖాదిరీ విద్యాపేత్త, శ్రీ సర్దార్ నానక్ సింగ్ శ్రీమతి కుముద్ నాయక్, శ్రీమతి లీలావతి, శ్రీమతి నరోజినీదేవి సాంఘిక సంక్షేమ కార్యకర్తలు, శ్రీ రహమాన్ అలీ జర్నలిస్టుముఖ్యులు గత ఎన్నికలలో కాంగ్రెస్ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీచేసిన తిరుగుబాటు కాంగ్రెస్ వాదులకు ఎవ్వరికీటిక్కెట్లివ్వలేదు.

నగర కార్పొరేషన్ 94 స్థానాలకై కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ 365 మంది దరఖాస్తులు ఇచ్చారు దాదాపు ప్రస్తుత సభ్యులంతా ధరఖాస్తులు పెట్టుకున్నారు నేడు జరిగిన సిటీసివిక్ బోర్డు సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, హోం మంత్రి శ్రీ అహమదలీఖాన్, కార్మిక మంత్రి శ్రీ వి.వి గురుమూర్తి, పి సి సి. ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. రాజుకూడా హాజరైనారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శీఘ్రం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

సరుకుల నాణ్యతపట్ల శ్రద్ధ ముఖ్యావసరం

వ్యాపారస్థులకు శ్రీమనుభాయ్ షా ఉద్బోధ

జామ్‌నగర్, మే 23

సరుకుల ఉత్పత్తిలో నాణ్యత పడిపోకుండా శ్రద్ధవహించాలనివిదేశవాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా వ్యాపారస్థులకు నిన్న ఉద్బోధించారు.

నగర వాణిజ్యమండలి వార్షిక సమావేశాన్ని శ్రీ షా ప్రారంభిస్తూ, మనదేశంలో తయారైన సరుకుల నాణ్యతగురించి విదేశాలనుండి ఫిర్యాదులు వచ్చినవనీ, సరుకుల నాణ్యతపట్ల భారతీయులు ఆసక్తి చూపడంలేదని అందోళన వెలిబుచ్చారని శ్రీషా పేర్కొన్నారు.

భారతదేశం ఉత్పత్తుల ప్రమాణాలు ఇటీవలి కాలంలో కొంత అభివృద్ధిచెందినవని తెలుపుతూ, ముందుగా చూపెట్టిన సమూహాలనుంటి నాణ్యతకలిగిన సరుకులను మాత్రమే ఎగుమతి చేయాలని చెప్పారు.



మంగళవారం

26-5-1964

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 మ్రప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి కేలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 భాగీరథ్ శర్మ బృందం: భజన్ 7-45 రాగమంజరి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి కేలే) 1-30 వాద్య గోష్ఠి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2.10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బివలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 భాగీరథ్ శర్మ, బృందం: భజన్ 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 జానపదగేయాలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరుకోరినపాటలు 8-30 కె రాజ్యలక్ష్మి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 శంఖధ్వనిసంచిక కార్యక్రమము (విజయవాడ నుండి కేలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30వరకు

89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 5-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై) 8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన, కె. రాజ్యలక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-25 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రసార విశేషాలు 7-20 చతురంగము కదంబకార్యక్రమము 7-30 పండిట్ రవిశంకర్: సితార్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంజలి 8-30 నేదునూరి కృష్ణమూర్తి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము (హైదరాబాద్ నుండికేలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 గానసుధ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నేటిని శేషం 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ గీతం 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 రేడియో వార్తా వాహిని (హైదరాబాద్ నుండికేలే) 8-00 కరుణశ్రీ సంగీతం రూపకం 8-30 ఉభయకుశలోపరి 8-45 వాద్య సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 లలిత సంగీతం 9-30 శంఖధ్వని 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల పేర్లు

వరంగల్, మే 23

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి దిగువసభ్యులు ఎన్నికైనట్టు.

డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి ప్రకటించారు,

శ్రీయుతులు జి. రామలింగం, పి. ఉమారెడ్డి, ఉపాధ్యక్షులు. శ్రీయుతులు తిరుపతిరెడ్డి, జి. సత్తిరెడ్డి కార్యదర్శులు శ్రీయుతులు పి. ధర్మారెడ్డి, రావూరి పిరయ్య, కె సుదర్శన్ ఇ, లక్ష్మారెడ్డి. పి. సోమనరసింహారెడ్డి ఇ. జనార్దనరెడ్డి, ఆర్. ముకుందరెడ్డి ఇ. వెంకటరామ పర్వయ్య, గోపాల సుబ్బరాజు. శ్రీమతి కనకరత్నమ్మ సభ్యులు.

(మరికొన్ని పేర్లను తరువాత ప్రకటిస్తారు.

(డి. సి. సి. జనరల్ బాడీకి దిగువ సభ్యులను కోఆప్ట్ చేసుకున్నారు.

శ్రీయుతులు జి. రామలింగం, రావూరి పిరయ్య, కె. జగన్నాథరెడ్డి, పి. ఉమారెడ్డి, ఆర్. ముకుందరెడ్డి, గోపాలసుబ్బరాజు, కాసానిజనార్దన్, జి. సత్తిరెడ్డి, పెండెంకట్టయ్య, జగన్నాథరావు. అమరనాథం. నరసింగరావు. పి. కొర్నేలు, శ్యామలాదేవి

లారీ ప్రమాదంలో ఐదుగురి మరణం

మదరాస్, మే 23

ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో తాంబరం - వేలాచెరి రోడ్డు పైన ఒక మూలమలుపు వద్ద లారీ బోల్తా పడగా అప్పటి కప్పుడే అయిదుమంది మరణించగా ఎనిమిది మంది గాయపడ్డారు.

లారీ చాలా మంది కూలీలను తీసుకొని అడయారుకు వెళుతూండగా ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవరుతో సహా గాయపడినవారందరినీ ఆస్పత్రిలో చేర్చారు.

టి.టి.కె. వాగ్లాలతో అబ్దుల్లా చర్చలు

నేడే పాకిస్తాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 23

రేపు పాకిస్తాన్‌కు వెళ్ళామన్న షేక్ అబ్దుల్లా నేడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో, శ్రీ ఎం. సి. చాగ్లాతోను సంభాషణలు జరిపారు. దలైలామాను కూడా కలుసుకున్నారు.

కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ పి.ఎస్. ఝా షేక్ అబ్దుల్లాను కలుసుకోవాలనుకున్నారు. వారు గంటసేపు మాట్లాడారు.

రావల్పిండికి ప్రయాణమై వెళ్లేముందు షేక్ రేపు లాల్ బహాదుర్ శాస్త్రిని కూడా కలుసుకోవాలనున్నారని షేక్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రధానితో షేక్ చర్చలు నేడు కూడా సాగినవి షేక్ అబ్దుల్లాకు పాకిస్తాన్ ప్రభుత్వం నుండి ఇంకా నిర్దిష్టమైన పర్యటన కార్యక్రమ మేదీ అందలేదట.

జూన్ 8వ తేదీనాటికి తిరిగి వచ్చేయాలని షేక్ గట్టిగా అనుకుంటున్నట్టు ఆయన చెప్పారు.

ఎమ్.ఆర్. అప్పారావు ప్రభృతుల తిరిగి రాక

హైదరాబాద్, మే 23

శ్రీ రాజును చూడటానికి వెళ్ళిన రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీ ఎమ్.ఆర్. అప్పారావు, ఎగువసభ సభ్యుడు శ్రీ పి. నరసింగరావు, కార్మిక నాయకుడు టి. గోవిందసింగ్ నేడు నగరానికి తిరిగి వచ్చారు.

శ్రీ రాజు చేతులు కదిలించవారం లించారని ఒకటి రెండు సార్లుదగ్గారని వారు చెప్పారు. ఇక ఆయనకు ప్రమాదం తప్పినట్టేనని డాక్టర్లు చెప్పినందున తాము వచ్చేశామని వారన్నారు.

శ్రీ గోవింద్ సింగ్ నగరానికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని పరిస్థితిని వివరించారు.

పోలీసు కాల్పులలో ముగ్గురి మరణం

సిమ్లా, మే 23

సిరిమూర్ జిల్లాలోని గురుద్వార పోతసాహిబ్ చేసుందు హింసాకాండకుల బడిన జనసమూహంపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురువ్యక్తులు మరణించారు.

బల్లాలు మొదలైన ఆయుధాలతో పోలీసు బృందంపై జనసమూహం దాడిజరపగా 22 మంది పోలీసులకు గాయాలు తగిలాయని ఇక్కడకుచేరినసమాచారంవల్ల తెలుస్తోంది

ఒక కోర్టు ఉత్తర్వును అమలు పరచటానికి పోలీసులు అక్కడకు వెళ్లారు.

త్రిపురలో పర్యటనకు శ్రీ త్యాగికి ఆహ్వానం

కలకత్తా, మే 23

తూర్పుపాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతాలనుండి అధికసంఖ్యలో శరణార్థులు వస్తున్నందువల్ల ఉత్పన్నమైన సమస్యలను గూర్చి స్వయంగాపరిశీలించటానికి త్రిపురలో పర్యటించవలసిందిగ కేంద్రపున రావాస శాఖమంత్రి (శ) మహావీర్ త్యాగిను తాను ఆహ్వానించానని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ సచీంద్రలాల్ సింగు విమానాశ్రయంలో నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

సైనిక లాంఛనాలతో దయాల్ దేహానికి దహన సంస్కారాలు

ఖాట్మాండు, మే 23

భారతరాయబారి హరీశ్వర్ దయాళ్ భౌతిక కాయానికి సకల సైనిక లాంఛనాలతో నిన్నసాయంత్రం ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

గాగుమతి నదిఒడ్డున గల శ్మశాన వాటికలో ఆయన భౌతికకాయానికి దహనక్రియలు జరిపారు.

మతవిధానాలప్రకారంఅంత్యక్రియలు పూర్తయినపిదటఆయన భౌతికకాయానికి త్రివర్ణ పతాకాన్ని అలంకరించిన నేపాల్ సైనిక ట్రక్కులో ఉంచారు. పుష్పాలంకృతమైనఆట్రక్కుపై నేపాల్ పతాకాన్ని అలంకరించారు. దయాళ్ భౌతిక కాయంపై రాజుమహేంద్ర తరఫున ఆయన సైనిక కార్యదర్శి పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. రాచకుటుంబసభ్యులు, దౌత్య ప్రతినిధులు, వివిధపక్షాల వారుకూడా పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

దయాళ్ భౌతిక దేహాన్ని శ్మశాన వాటికకు ఊరేగింపుతో కొనివెళ్ళారు. శ్మశాన వాటికవద్ద ప్రిన్స్ బసుందర, రాజ కుటుంబ సభ్యులు. దౌత్యప్రతినిధులూ ఉన్నతాధికారులు హాజరయారు.

ఇండియాకు అమెరికా సైనిక సహాయం: చవాన్ ఆశాభావం

కెప్‌కెన్నడి, (ఫ్లారిడా) మే 23

సైనికసహాయం అందజేయనలసదిగా ఇండియాచేసిన అభ్యర్థనపై అమెరికా అధ్యక్షుడు జాన్సన్, రక్షణ మంత్రి రాబర్టు మక్‌నమరాలు వచ్చేవారం తమ నిర్ణయం తెలుపగలరని భావిస్తున్నట్టు శ్రీ చవాన్ నిన్న ఇక్కడ అన్నారు.

వచ్చేవారం వారితో అయన సమావేశమవుతారు.

సహాయం లభించగలదనే ఆశిస్తున్నానని భారత రక్షణమంత్రి శ్రీ చవాన్ అన్నారు.

ఇస్లామ్‌విషయ బోధన సంస్థలపట్ల సూడాన్ అధ్యక్షుని సంతృప్తి

న్యూఢిల్లీ, మే 23

అరబిక్, ఇస్లామ్ విషయ బోధనకు భారతదేశవ్యాప్తంగా వందలాదిసంస్థలు ఉన్నాయని సూడాన్ అధ్యక్షుడు ఫరీక్ ఇబ్రాహిమ్ అబూద్ నిన్న ఇక్కడ సంతృప్తి ప్రకటించారు.

ఇస్లామ్ బోధనాలయ భారతదేశ వ్యాయస్థానాలు [illegible] రాయకమన జమియతులో [illegible] హిందీ [illegible] ఆయన అన్నారు.

మలేసియాపై శిఖరాగ్ర సభ ఏర్పాటుకు మూడు రాజ్యాల అంగీకారం

కౌలాలంపూర్ మే 23

మలేసియా సంక్షోభాన్ని గురించి చర్చించడానికి మూడురాజ్యాల శిఖరాగ్ర సభ జరుపాలని ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పైన్స్ ఒప్పందానికి వచ్చినట్టు ఫిలిప్పైన్స్ విదేశాంగ మంత్రి సాల్వాడార్ లోపెజ్ నేడిక్కడ ప్రకటించారు.

మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌తో చర్చలు జరిపినతరువాతలో పెజ్ పై ప్రకటనచేశారు.

జూన్ మొదటివారంలో టోక్యోలో శిఖరాగ్రసభ జరుగగలదని కూడా ఆయన ప్రకటించారు.

ఆ తర్వాత తుంకు అబ్దుల్ రహమాన్ ఒక ప్రకటన జారీచేస్తూ శిఖరాగ్రసభ నిర్ణయాలపై అంగీకారం కుదిరిందని ధ్రువీకరించారు.

ఇన్నాళ్లుగా శాంతి చర్చలకు ప్రతిబంధకంగా ఉన్న బోర్నియోలోని ఇండోనేషియా దళాల ఉపసంహరణ విషయంలో పెజ్ ప్రకటనలోగాని, తుంకు ప్రకటనలోగాని ప్రస్తావనలేదు.

చర్చలు ప్రారంభంకావడానికి ముందుగా బోర్నియో నుండి ఇండోనేషియా దళాల ఉపసంహరణ జరగాలని మలేసియా కోరింది. సంతృప్తికరమైన రాజకీయ పరిష్కారమేదైనా నాకుదిరే వరకు తమ సైనిక దళాలు బోర్నియోలో ఉండవలసిందేనని ఇండోనేషియా వాదన.

రేపటి చర్చలలో ఈ విషయం చర్చకు రావచ్చు.

వివాదంలో మధ్యవర్తిగా ఉంటున్న ఫిలిప్పైన్స్ ప్రతినిధిలో లోపెజ్, థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి తనాత్ ఖోమన్‌తో రేపు కెమరాన్ హిల్ స్టేషన్ పైచర్చలు జరుపుతారు.

నంగల్ వద్ద అబూద్‌కు ఘనస్వాగతం

నంగల్, మే 23

సుడాన్ అధ్యక్షుడు ఫరీక్ ఇబ్రాహిమ్ అబూద్ నిన్న ఇక్కడికి రాగానే రైల్వే స్టేషన్ వద్ద పంజాబ్ ఇరిగేషన్ మంత్రి శ్రీ రణబీర్ సింగ్ ప్రభృతులు ఘనస్వాగత మిచ్చారు.

చాగ్లాతో దలైలామా సంభాషణలు

న్యూఢిల్లీ, మే 23

దలైలామా నేడు కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లాను కలుసుకొని టిబెట్ శరణార్థులపిల్లల విద్యా సౌకర్యాలు గురించి చర్చలు జరిపారు.

టిబెట్ సంస్కృతి, భాషాధ్యయన కేంద్రంఒకటి ఏర్పరచాలని దలైలామా ప్రతిపాదన చేశారు. ఈ విషయంలో టిబెట్ సంస్కృతి, మతసంబంధాల అధ్యయనానికి 15 సంవత్సరాల కోర్సును ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు ఈ సంస్థలో ఎదువందల మంది విద్యార్థులకు అంతేమంది లామాలకు స్థానం కల్పించాలని ఆయన సూచించారు. విద్యామంత్రి ఈ ప్రతిపాదన పట్ల హర్షాన్ని ప్రకటించి దీనికి అనువైన స్థలాలను సూచించవలసినదిగా ఆయన కోరారు.

మీ సీటును ముందుగా రిజర్వు చేసుకొండి

అద్భుతమైన సంగీత కార్యక్రమం

సుప్రసిద్ధ బొంబాయి నేపథ్యగాయకులు మన్నాడే

మీనూ పురుషోత్తమ్

జూన్ 8వ తేదీన రాత్రి 8 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్‌లో సంగీత కార్యక్రమం ఇస్తారు. మీకు ప్రియమైన ఫిలిమ్ సంగీత గీతాలు, గజల్స్, క్వాలీలు యుగళగీతాలు విని ఆనందించండి బొంబాయి సంగీత కళాకారుడు చరణ్ జీత్ సింగ్ తమ ఆర్కెస్ట్రాను సమర్పిస్తారు.

ప్రసిద్ధ ఫిలిమ్ హాస్యనటుడు దిలీప్ దవ్ హాస్య ప్రదర్శననిస్తారు.

ప్రవేశ రుసుము:- రు. 20, 10, 5, 3, 2, 1.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు: శ్రీ ఎమ్.వి. రషీద్, ఎమ్.ఎల్.ఎ.

ఆహ్వానసంఘ ఉపాధ్యక్షుడు: శ్రీ టి. అంజయ్య, ఎమ్.ఎల్.ఎ.

8వ దిగ్విజయ సంయుక్త వారం!

ఆనందదాయకమైన కథా సంవిధానం....మనోహరమైన వినోద ప్రమోదం.... పరవళ సంగీతం....రింగులారే భావోత్తేజం....

అన్నీ ఈ ఒక్క రంగులచిత్రంలో దర్శించండి!

శక్తి ఫిలిమ్స్‌వారి

కాశ్మీర్ కి కలీ

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: శక్తిసామంత సంగీతం: ఓ. పి. నయ్యర్

తారాగణం: పద్మిణీకపూర్, షర్మిలాటాగూర్, ప్రాణ్, నజీర్ హుసేన్, ధూమల్, అనుప్ కుమార్, మదన్ పురి.

జమరుద్ హైద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

3వ వారం సాదియా బౌరంగాబాద్

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!

చూచినవాళ్ళంతా మళ్ళీ మళ్ళీ చూడాలనుకుంటున్న వినోదాత్మక చిత్రం...

—సురేష్ ప్రొడక్షన్స్‌వారి—

రాముడు - భీముడు

నటీనటులు:

ఎన్. టి. రామారావు,
జమున.
ఎల్. విజయలక్ష్మి.
ఎస్. వి. రంగారావు
రేలంగి,
గిరిజ,
రమణారెడ్డి.
సూర్యకాంతం.
రాజనాల.

దర్శకత్వం: చాణక్య సంగీతం: పెండ్యాల నిర్మాత: రామానాయుడు

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30.

రేపటినుంచి రోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30

అలంకార్ లో ప్రతి రోజు ఆటల సమయాలలో అడ్వాన్స్ బుకింగు

ఫ్రీ పాసులు చెల్లనేరవు.

శుక్రవారం మే 29న ఉదయం 11-30 లకు విడుదల:

ఎ. వి. ఎం. ప్రొడక్షన్స్‌వారి—

ఏటల మీద పెళ్లి

జగయ్య, చలం, రమణమూర్తి, రమణారెడ్డి, పి. యస్. ఆర్. కుటుంబరావు, జానకి, కృష్ణకుమారి, హేమలత, సూర్యకళ.

నిర్మాత దర్శకుడు: ఘంటసాల కృష్ణమూర్తి. సంగీతం: అశ్వత్థామ

కమల్ -హైదరాబాద్ రాజేశ్వర్ -సికింద్రాబాద్ సుందర్ -బమ్బాయి

మే 29, 30, 31 తేదీలలో రోజు 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30

—ఉమాఫిలిమ్స్ రిలీజ్—

Printed by K. R. Partabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press 36, [illegible] Publisher K. R. Nandagopal, I.A.S. Editor [illegible]